కర్నూలు | నంద్యాల వార్త

5 మార్చి , 2025 బుధవారం పేజీలు 4

జనన, మరణ ధృవీకరణ పత్రాల్లో.. జాప్యాన్ని నివారించండి

- జిల్లా కలెక్టరు రాజకుమారిగణియా

నంద్యాల, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిధి

జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీలో జాప్యం లేకుండ నిర్ణీత కాలవ్యవధిలోగా అందజేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు రాజకుమారి వైద్యాధికారులు, మున్సిపల్ కమీషనర్లు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరు చాంబర్‌లో జనన మరణ పత్రాల జారీపై ఇంటర్ డిపార్ట్‌మెంటు కమిటీ సమావేశాన్ని సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. డిఎం అండ్ హెచ్‌ఓ వెంకటరమణ, డిసిహెచ్‌ఎస్ జహురుల్లా, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరిండెంట్ జిలాని, మున్సిపల్ కమీషనర్ నిరంజన్‌రెడ్డి, డిపి ఓ జమీవుల్లా, స్టాటిస్టికల్ అధికారి సుజాత, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ బిడ్డపుట్టిన 21రోజుల్లోగా డెలీవరి అయిన ఆసుపత్రిఇలోనే మెడికల్ ఆఫీసర్ నుంచి పుట్టినతేదీ ధృవీకరణపత్రాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులలో డెలివరీ అయిన కేసులు గ్యాప్ లేకుండ నిర్ణీతసమయంలో అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్లకు కలెక్టరు సూచించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులతో హోమ్ డెలివరీలు, రిజిస్ట్రేషన్ నమోదులపై సమగ్ర సర్వే నిర్వహించి అప్‌డేట్ చేయాలని కలెక్టరు డిపిఇఓను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ఫారాలను ఆయా సచివాలయాల కార్యదర్శులకు స్వాధీనం చేయాలన్నారు. డివిజన్, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి జనన, మరణ ధృవపత్రాల జారీపై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. జనన, మరణ రికార్డులు సంబంధిత కార్యాలయాల్లో ఉండటంతో పాటు సచివాలయాల్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జనన, మరణ ధృవీకరణపత్రాల జారీపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు డిస్ప్లే బోర్డులను ప్రధాన కూడళ్లు, ప్రధాన కార్యాలయాల్లో ఏర్పాటుచేయాలని కలెక్టరు ఆదేశించారు.

పోచని కృష్ణని ఆదోనికి తరలింపు..?

ఆదోని మార్చి 4 ప్రభాతవార్త : సినీ నటుడు పోచని కృష్ణ జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్. టిటిడి చైర్మన్ బి ఎన్ నాయుడు పై వైసిపి ఆయాంలో పోచని కృష్ణ అనుచిత వ్యాకలే కాకుండా కుటుంబ సభ్యుల వ్యక్తిత్వాలను దిగజార్చే విధంగా కుటుంబ సభ్యులను అసభ్యకరమైన పదజాలతో దూషించాడని జనసేన పార్టీ ఆదోని టౌన్ ప్రెసిడెంట్ రేణు వర్మ 14112024 తేదీన త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది ఆయన ఫిర్యాదు మేరకు పోలీసుల కేసు నమోదు చేశారు పోచని కృష్ణ పోలీసుల అరెస్ట్ లో ఉన్న సంగతి పాఠకులకు విధితమే మంగళవారం పోచని కృష్ణను ఆదోనికి తీసుకొని వస్తున్నట్లు సమాచారం

ఆర్టీసీ బస్సుబోల్తా..

– 20 మందికి గాయాలు ఇద్దరి పరిస్థితి విషమం

కొలిమిగుండ్ల, మార్చి4, ప్రభాతవార్త:

కొలిమిగుండ్ల మండల పరిధిలోని కల్వటాల గ్రామ సమీపాన ఆర్టీసీ బోల్తా పడింది. ఇందులో 20 మందికి గాయాలు కాగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని తెలిసింది. విషయం తెలుసుకున్న కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వారిని వెంటనే కొలిమిగుండ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే జమ్మలమడుగు నుండి తాడిపత్రికి 30 మంది ప్రయాణికులతో పోతున్న ఆర్టీసీ బస్సు కల్వటాల గ్రామ సమీపంలోకి రాగానే రోడ్డు పక్కన ఉన్న గుంతలోకి బోల్తాపడింది. డ్రైవర్ ఫోన్‌లో మాట్లాడుకుంటూ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదం జరిగిందని గాయపడిన ప్రయాణికులు తెలిపారు. అదే విధంగా ప్రమాదంలో గాయపడిన ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

వక్ఫ్ భూముల..రిజిస్ట్రేషన్..!

- కల్లూరు, కర్నూలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అడ్డగోలుగా రిజిస్ట్రేషన్లు
- కర్నూల్ మున్సిపల్ పరిధిలోని నిషేధిత భూములకు రెక్కలు
- రాజకీయ నాయకుల పేర్లతో బెదిరింపులు వివాదాలు... దాడులు
- అన్ని తెలిసినా ఏమి చేయని ఉన్నతాధికారులు



వక్ఫ్ బోర్డు భూములను మాయం చేస్తున్నారు. కేవలం కబ్జాలతో కాకుండా రిజిస్ట్రేషన్ లతో సహా స్వాహా చేస్తున్నారు. వక్ఫ్ భూములను కాపాడేందుకు ప్రభుత్వాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. కాని కర్నూలు జిల్లాలో మాత్రం ఆ ప్రయత్నాలు నీరు గారిపోతున్నాయి. వక్ఫ్ బోర్డు భూములు రిజిస్ట్రేషన్ శాఖ నిషేధిత జాబితాలో ఉన్నప్పటికీ కొందరు అధికారులు దర్జాగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. అదేమంటే రాజకీయ నాయకుల పేర్లు చెబుతున్నారు. కాదని నిలదీస్తే దాడులు చేయిస్తున్నారట... ఇదంతా బహిరంగ రహస్యమే... ఉన్నతాధికారులకు సైతం తెలిసిన తతంగమే... ఆయినా సదరు పైఅధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో... అది సరే వక్ఫ్ భూములను కాపాడాల్సిన బోర్డు అధికారులు ఎక్కడ నిద్రపోతున్నారు..!

కర్నూలు, ప్రభాతవార్త :

వక్ఫ్ బోర్డు భూములు రిజిస్ట్రేషన్ చేయకూడదు, అలా చేస్తే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇది కొందరికి మాత్రమే అమలయ్యే చట్టం. గతంలో కర్నూలు సబ్ రిజిస్ట్రార్ గా పనిచేసిన ప్రవీణ్ కుమార్ జోహరాపురం ప్రాంతంలోని 154 సర్వేనెంబర్ లోని వక్ఫ్ బోర్డు భూములను రిజిస్ట్రేషన్ చేశారని సస్పెండ్ చేశారు. ఇప్పుడు అదే భూములకు సర్వేనెంబర్ 143గా మార్చి రిజిస్ట్రేషన్ చేశారు. మరి అదే క్రమంలో కల్లూరు పరిధిలోని 7 ఏ సర్వే నెంబర్ లోనూ రిజిస్ట్రేషన్ చేశారు. ఇలా ఒకటి కాదు, రెండు కాదు, ఎన్నో రిజిస్ట్రేషన్లు అయ్యాయి. మరి ప్రవీణ్ కుమార్ ను సస్పెండ్ చేసిన అధికారులకు ప్రస్తుతం రిజిస్ట్రేషన్ చేస్తున్న అధికారులు కనిపించడం లేదా.. లేక ప్రవీణ్ కుమార్ కు ఒక చట్టం... ఇప్పటి అధికారులకు మరో చట్టం ఉందా.... అసలు ఉన్నతాధికారుల ఉద్దేశం ఏంటి... వక్ఫ్ భూముల రిజిస్ట్రేషన్ ను సమర్థిస్తున్నారా... అనే చర్చ బహిరంగంగా జరుగుతుంది. ఈ విషయంపై కొందరు మైనార్టీ సోదరులు అధికార తెలుగు దేశం పార్టీ యువనేత లోకేష్ కు ఫిర్యాదు చేశారు. మరికొందరు త్వరలో ఆందోళనలు, ధర్నాలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. అసలు కర్నూలు నగరంలో భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారం లో ఏమి జరుగుతోంది.. అనే విషయంపై అందరి దృష్టి పడింది. గత ఏడాది రిజిస్ట్రేషన్ శాఖ సాధారణ బదిలీలలో కల్లూరు, కర్నూలు రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు సబ్ రిజిస్ట్రార్ లను నియమించలేదు. కారణం సబ్ రిజిస్ట్రార్ లు ఇక్కడికి వచ్చేందుకు ఇష్టపడటం లేదు. ఇక్కడ ఒక చిన్న విషయం... కర్నూలు, కల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పనిచేసిన సబ్ రిజిస్ట్రార్ లను బయట వ్యక్తులు కానీ... ఇతర సంస్థలు గాని.. ఎవరూ ఇబ్బంది పెట్టలేదు. వారికి వారే నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేయడం.. ఇతర అవినీతికి పాల్పడడంతో.. సస్పెన్షన్ గురి కావడం, లేదా వివాదాల్లో ఇరుక్కోవడం జరిగింది. దీంతో సదరు కార్యాలయాలనే వివాదాస్పదంగా చెబుతూ.. సబ్ రిజిస్ట్రార్ లు బదిలీపై వచ్చేందుకు రావడం లేదంటున్నారు. ఈ కార్యాలయాలలో నిక్కచ్చిగా వ్యవహరించే అధికారులను నియమిస్తే సమస్య ఉండదు. మరి రిజిస్ట్రేషన్ విభాగంలో నిక్కచ్చిగా పనిచేసే సబ్ రిజిస్ట్రార్ లు లేరా... అనే ప్రశ్న వినిపిస్తోంది. ఈ. నేపథ్యంతో.. ఇక్కడికి సబ్ రిజిస్ట్రార్ లు రావటానికి ఇష్టపడకపోవడంతో సీనియర్ అసిస్టెంట్లను ఇన్చార్జిలుగా నియమించారు. ఆ రెండు కార్యాలయాలు...

● వివరాలు 2లో

కల్యాణకట్ట సిబ్బందిపై శాఖ పరమైన.. చర్యలు తీసుకోవాలి

శ్రీశైలంప్రాజెక్టు,మార్చి04,ప్రభాతవార్త

శ్రీశైలదేవస్థానం కల్యాణకట్టలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కొరుతూ విశ్వహిందూ పరిషత్ సెక్రటరి ఏ.కాశయ్య దేవ్థానం అధికారులను కోరారు. మంగళవారంనాడు దేవస్థానం కార్యనిర్వహాణాధికారి పేరుతో దేవస్థానం తపాలలో లేఖను అందించడం జరగిందని వివరించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలల్లో భక్తుల నుండి ఇష్టం వచ్చినట్లు వస్సూళ్లకు పాల్పపడడం ఎంత వరకు సమంజసం అని అన్నారు.కల్యాణకట్టలో జరుగుతున్న దోపిడిపై గతంలో అధికారులకు సమాచారం తెలిపిన మార్పు రాలేదని చెప్పారు. భక్తుల నుండి సిబ్బంది అధిక వస్సూళ్లు చేయడం లో సంబందిత అధికారులకు ఏమైన బాగస్వామ్యం ఉందా...?అన్న అనుమానం కలిగిస్తున్నారని తెలిపారు.ఈ విషయంపై ఏపి దేవదాయశాఖ కమీషనర్‌కు లేఖలను కూడా పంపడం జరిగిందని చెప్పారు.ఈ విషయంపై శ్రీశైలదేవస్థానం కార్యనిర్వహాణాధికారి భక్తుల నుండి వస్సూళ్లకు పాల్పడిన సిబ్బందిని గుర్తించి వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కొరారు.

మండల తీర్మాణాల్లేక ఎన్ఆర్ఈజీఎస్ నిధులకు బ్రేక్ ..!

- అధికారుల పనితీరుతో నిల్చిన అభివృద్ధి పనులు ..!
- తీర్మాణాల ప్రస్తావన రాలేదు..!
- కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథ్‌రెడ్డి

కోడుమూరు మండల తీర్మాణాల్లేక ఈ ఏడాదికి విడుదల కావాల్సిన ఉపాధి హామి పథకం నిధులకు బ్రేక్ పడింది. నియోజకవర్గంలోని ఇదే పథకం కింద అన్ని మండలాలకు నిధులు మంజూరు కాగా కోడుమూరు మండల పరిషత్ అధికారుల అలసత్వం కారణంగా సకాలంలో అందించాల్సిన మండల తీర్మాణాలను అందించలేక పోవడంతో నిధులు మంజూరు కాలేక పోవడం గమనార్హం. దీంతో అధికారుల పనితీరుతో గ్రామాల అభివృద్ధి పనులు నిల్చిపోయే పరిస్థితులు ఏర్పడ్డం శోచనీయం.

కోడుమూరు,మార్చి 4, ప్రభాతవార్త ః

ఈ పథక ం నిధుల కోసం ఇప్పటికే కోడుమూరు మండలంలోని 13 గ్రామ పంచాయతీల పరిధిలో చేపట్టే పనులకు గాను ప్రతి పాదనలను తయారు చేసి ఈ మేరకు వాటికి సంబంధించిన పనులకు పాలక వర్గంతో తీర్మాణాలను సిద్ధం చేసి కోడుమూరు మండల పరిషత్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ నిధులు మంజూరైతే వెంటనే వాటితో ఆయా గ్రామ పంచాయతీల పరిధిల్లో అభివృద్ధి పనులను చేపట్టేందుకు సర్పంచులంతా ఎదురు చూస్తున్నారు. కోడుమూరు మండలానికి ఉపాధి పథకం కింద వివిధ అభివృద్ధి పనులకు గాను దాదాపు కోటి రూపాయలకు ప్రతి పాదనలు తయారు చేసుకున్న పంచాయతీ పాలకవర్గాలకు స్థానిక మండల పరిషత్ అధికారుల వైఖరి మూలంగా నిధుల విడుదలకు గ్రహణం వాటిల్లినట్లైందనే చెప్పాలి. ఈ పరిస్థితి కోడుమూరు మండలానికి మాత్రమే ఇలా జరగడం ఏమిటని రాజకీయ విపక్ష పార్టీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గంలోని గూడూరు, సి.బెళగల్,కర్నూలు మండల పరిషత్ పాలక వర్గం తీర్మాణాలను సకాలంలో అక్కడి మండల పరిషత్ అధికారులంతా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకు రావడంతోనే ఆ మండలాల్లకు నిధులు మంజూరయ్యావని, అయితే ఇదే చొరవను కోడుమూరు మండల పరిషత్ అధికారులు చూపక పోవడంతోనే నిధులు విడుదల కాలేదన్న విషయంపై కూడా పెదవిరుస్తున్నారు. అయితే వీటికి మండల పరిషత్ పాలక వర్గం నుంచి తీసుకోలేక పోయ్యారన్న విషయం ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది.

తీర్మాణాల ప్రస్తావన రాలేదు ః కోడుమూరు మండలంలోని ఈ ఏడాది ఉపాధి హామీ పథకం కింద విడుదలయ్యే నిధులకు సంబంధించిన మండల తీర్మాణాల ప్రస్తావన రాలేదని కోడుమూరు వైసీపీ జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథ్‌రెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీల తీర్మాణాల అంశాలను మండల పరిషత్ అధికారులు తమ దృష్టికి తీసుకురాలేదన్నారు.

ఎంపిడివో వివరణ ః కోడుమూరు మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల పాలక వర్గాల నుంచి నిధుల విడుదలకు సంబంధించిన తీర్మాణాలు ఆలస్యం కావడంతోనే నిధుల మంజూరుకు కొంత జాప్యమైందని కోడుమూరు ఎంపిడివో ఎ.సి రాముడు సమాధానం ఇచ్చారు.

గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా జాయింటు కలెక్టరు విష్ణుచరణ్

నంద్యాల, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిధి

ప్రతిరోజు 25ఎకరాలకు మించకుండ రీసర్వే పనులు జరిగేలా రెవెన్యూ, సరే ్వశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింటు కలెక్టరు విష్ణుచరణ్ ఆదేశించారు. మంగళవారం పాణ్యం మండలం, గగ్గటూరు గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనుల గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను జాయింటు కలెక్టరు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింటు కలెక్టరు విష్ణుచరణ్ మాట్లాడుతూ మండలాల్లో జరుతున్న రీ సర్వే పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు 25 ఎకరాలకు మించకుండ రీసర్వే పనులు గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను పరిశీలిస్తే విస్తీర్ణ కొలతలు అడిగి తెలుసుకుంటూ మార్పులు లేకుండ రికార్డుల్లో ఉన్న మేరకు సర్వే పనులు చేపట్టాలన్నారు. గ్రామసరిహద్దుల స్థిరీకరణ, స్టోన్ ప్లాంటేషన్, తదితర పనులు కూడ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్ కరెక్షన్స్, ముటేషన్ ట్రాన్స్‌యాక్షన్స్ డేటా ఎంట్రీ కూడ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పాణ్యం మండలం గగ్గటూరు గ్రామంలో డ్రాగన్ ఫ్రూట్స్ సాగు చేస్తున్న రైతు మిద్దె హుసేన్ పొలాన్ని జాయింటు కలెక్టరు పరిశీలిస్తూ పంటదిగుబడి, ఖర్చు, మార్కెటింగ్, సబ్సిడీ విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమలో మండల తహశీల్దారు, గ్రామసర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలగకుండా రీ సర్వే నిర్వహించాలి

- రెవెన్యూశాఖకు సంబంధించి అర్జీలను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలి...
- అల్లుగుండులో ఉపాధిహమీ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
- వెల్దుర్తి తహశీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్

వెల్దుర్తి,మార్చి4,ప్రభాతవార్త

రైతులకు ఇబ్బందులు కలగకుండా రీ సర్వే పక్కాగా నిర్వహించాలని కర్నూలు జిల్లాకలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలోని తహశీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం జిల్లాకలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూశాఖకు సంబంధించి వచ్చే అర్జీలను గడువులోపు నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.పిజిఆర్ఎస్‌కి సంబంధించి వెల్దుర్తి మండలంలో సర్వే అర్జీల పరిష్కారం గడువు దాటడంతో కలెక్టర్ సర్వేయర్ పనితీరుపట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.సరే ్వయర్‌కు షోకాజ్ నోటీసులు జారీచేసి,సంజాయిషీ అడగాలని కర్నూలు ఆర్డీఓను జిల్లాకలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు.రీసర్వే గ్రామసభలు,రెవెన్యూ సదస్సులకి సంబంధించిన వివరాలు గ్రామాల వారీగా లేకపోవడంతో జిల్లాకలెక్ట్ర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.నివేదికలను సక్రమంగా రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లాల్లో రెవెన్యూ సర్వీస్‌లక,ఇంటిగ్రేటేడ్ సర్వీస్‌లకు సంబంధించి ధరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏలో 85 గడువు దాటి ఉన్నాయని,ఈ అంశంపై సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ కర్నూలు వెల్దుర్తి మండలంలో ఫైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన గ్రామంలో రీసర్వే పనులు ఏ విధంగా జరుగుతు నా ్నయి..? గ్రౌండ్ ట్రూలింగ్ పనులు మొదలుపెట్టారా,రోజుకు ఎన్నిక ఎకరాలు రీ సర్వే చేస్తున్నారు,ఎన్ని రోవర్లు ఉన్నాయి,ఎన్ని టీమ్‌లు ఉన్నాయి,గ్రౌండ్ వ్యాలిడిటేషన్‌కి ఎంత సమయం పడుతోంది, రీ సర్వే సమయంలో రైతులకు ముందుగానే నోటీసులు ఇస్తున్నారా అనే విషయాలను జిల్లాకలెక్టర్ తహశీల్దార్,మండల సర్వేయర్‌ను అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి,కర్నూలు ఆర్డీఓ సందీప్‌కుమార్,మండల తహశీల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఎంపిడిఓ సుహాసినమ్మ,డిటి గురుస్వామిరెడ్డి తదితరులు ఉన్నారు.

– జాబ్‌కార్డులు ఉన్న వారందరికీ ఉపాధిహమీ కింద పనులు కల్పించాలి : కర్నూలు జిల్లాకలెక్టర్ పి.రంజిత్‌బాషా...

జాబ్‌కార్డులు ఉన్న వారందరికి ఉపాధిహమీ కింద పనులు కల్పించాలని కర్నూలు జిల్లాకలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు.వెల్దుర్తి మండలం అల్లుగుండు గ్రామ పరిధిలో మహాత్మగాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హమీ పథకం కింద జరుగుతున్న ఉపాధిహమీ పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పని ప్రదేశంలో పనిచేస్తున్న కూలీలతో సంభాషించారు. వేసవి కాలం అయినందున ఉదయం త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.త్వరలో వేతం మంజూరు సంబంధించి నిధులు విడుదల అవుతాయని కలెక్టర్ కూలీలకు తెలిపారు.వేతనాలు ఎంత ఇస్తున్నారు,వేతనాలు ఇచ్చినట్లు కూలీలకు రిసీప్ట్ ఇస్తున్నారా అని కలెక్టర్ ఫీల్డ్ అసిస్టెంట్‌ను అడిగి తెలుసుకున్నారు.

– పలుగు చేత పట్టిన జిల్లా కలెక్టర్..

ఉపాధిహమీ పనులను పరిశీలించిన సందర్భంలో జిల్లాకలెక్టర్ పి.రంజిత్‌బాషా కాసేపు కూలీలతో కలిసి పలుగు చేత పట్టుకొని మట్టి తవ్వి వారితో ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి,కర్నూలు ఆర్డీఓ సందీప్, డ్వామా పిడి వెంకటరమణయ్య,తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ,ఎంపిడిఓ సుహాసినమ్మ,డ్వామా ఏపిడి లక్ష్మన్న,ఏపిఓ లక్ష్మన్న,ఇసి ఫృదీ ్వరాజ్ తదితరులు ఉన్నారు.

పొలం ఒకరిది.. పరిహారం మరొకరికి..?

: 167కె జాతీయ రహదారి భూసేకరణ అధికారుల లీలలు

: స్పందించి బాధితుని డబ్బులు ముట్ట చెప్పిన దళిత మహిళ

నంద్యాల, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిధి

నంద్యాల జిల్లా అంటే సంచలనాలకు పెట్టింది పేరు ఇక్కడి అధికారులు ఏమి చేసినా అంత ఉప హాస్యమే వారు చేసే ఘనకార్యాలతో ఎంతోమంది సామాన్యులకు అన్యాయం జరుగుతున్న చూస్తూ ఉన్నారే తప్ప చేసిన అధికారులకు శిక్షలు ఏమాత్రం తీసుకోకపోవడంతో రోజుకొక శాఖ లీలలు బయటపడుతున్నాయి.. అలాంటిదే ఆలస్యంగా వెలుగు చూసింది.. భూమి ఒకరిది అయితే పరిహారం మరొకరి ఖాతాలో జమ చేసిన 167 కే జాతీయ రహదారి అధికారుల లీలలు చూడతరమా అనే రీతిలో ఉంది. వివరాల్లోకి వెళితే ఆత్మకూరు నియోజకవర్గం లోని కొత్తపల్లి మండలం గుమ్మడాపురం మజార సింగరాజు పల్లె గ్రామానికి చెందిన మూవీ వెంకటరమణారెడ్డి (యంవిరమణారెడ్డి,సీనియర్ జర్నలిస్టు) అనే రైతుకు సంబందించిన సర్వే నెంబరు 331 తడిభూమి(మాగాని) 0.13 సెంట్లు కల్వకుర్తి నంద్యాల 167కె జాతీయ రహదారిలో భూమి పోయింది. ఇందుకు గాను పరిహారము కింద ప్రభుత్వం రూ 47758 వేల చెల్లించేందుకు అవార్డు నోటీసు కూడా రైతు రమణారెడ్డికి అందించింది.ప్రభుత్వం గత నెల జనవరి 31వ తేది నష్టపరిహారము వారి బ్యాంకు ఖాతాలోనే జమచేస్తుంది.దీనితో రైతు రమణారెడ్డి నంద్యాల జిల్లా కలెక్టరేట్ లోని 167కె భూసేకరణ కార్యాలయంకు వెళ్లి నా పొలం డబ్బులు రాలేదని సంబందిత అదికారులను కోరగా రెండవ విడత నీకు డబ్బులు జమ అవుతాయని చెప్పడముతో వెనుతిరిగి వెళ్లడము జరిగిందన్నారు.అయితే పిబ్రవరి 4వ తేదిన మా శింగరాజుపల్లె గ్రామానికి చెందిన మారేడు ప్రమీలమ్మ భర్తమోహాను ప్రభుత్వం మీ పొలం డబ్బులు మాబార్యబ్యాంకు ఖాతాలో జమ చేశారచెప్పాడమీ డబ్బులు మాకెందుకు మేము బ్యాంకునుంచి తీసుకోచ్చాం. అని చెప్పడము గ్రామస్తులు ఒక్కసారిగా అవాక్కు అయ్యారని చెప్పారు. రెడ్డి వారి పొలం డబ్బులు దళిత మహిళ అకౌంటుకు వేయడముఏమిటి అయన పొలం పక్కన కూడా ప్రమీలమ్మ పొలంలేదే సంబందం లేని బ్యాంకు ఖాతాకు జమచేస్తారా? వారు బ్యాంకు నుండి డ్రా చేసుకుని బాదిత రైతుకు నేరుగా ఎలా ఇస్తారని ప్రవ్నిలు గుప్పించారుఇలా ఇంకెంత మంది రైతుల పరిహారము డబ్బులు చేతులు మార్చారో 167కె భూసేకరణ అదికారులకే తెలియాలి. జిల్లా కలెక్టరు వెంటనే తప్పు చేసిన అదికారులపై చర్యలు తీసుకుని మళ్లి ఇలాంటి పొరపసాట్లు జరుగకుండా చూడాలి అని బాదిత రైతు కోరుతున్నారు,.

పాములపాడు బైపాస్ జాతీయ రహదారికి సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయాలి

పాములపాడు (రూరల్), మార్చి 4, ప్రభాతవార్తః

340సి జాతీయ రహదారి పాములపాడు బైపాస్‌రోడ్డు లెఫ్ట్, రైట్ సైడ్ సర్వీసు రోడ్డు ఏర్పాఉ చేయాలని లింగాల, చెలిమిల్ల, ఇస్కాల, పాములపాడు సర్పంచులు కోట్ల చంద్రారెడ్డి, బాలమల్లేశ్వర్‌రెడ్డి, మౌలాలి, రైతు సంఘం నాయకులు సామన్న, వెంకటేశ్వర్‌రావు, కోట్ల నాగేశ్వర్‌రెడ్డి, బాలయ్య, మేకల రాజు, రైతులు వివిధ గ్రామాల నాయకులు తహశీల్దార్ సుభద్రమ్మకు వినతిపత్రాన్ని అందజేశారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో జాతీయ రహదారి అధికారులు, కాంట్రాక్టర్‌లు, రైతు సంఘం నాయకులు, సర ్పంచ్‌లతో చర్చలు చేశారు. ఈసందర ్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ 2017-18 సంవత ్సరాల్లోజాతీయ రహదారి సర్వే జరిగిందని అప్పట్లో పాములపాడు గ్రామానికి వెలుపల తహశీల్దార్ కార్యాలయం, సచివాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐకెపి వెలుగు అఫీసు ఊరికి వెలుపల నిర్మించలేదని రెంటెడ్ హౌస్‌లలో కార్యాలయాలు నిర్వహించారని తెలిపారు. ఇప్పుడు ప్రధానంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు, తహశీల్దార్ కార్యాలయానికి వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు అంతేకాక లింగాల, చెలిమిల్ల గ్రామాల మీదుగా కొత్తపల్లె మండలంకు వెళ్లె 26 గ్రామాలకు సర్వీసురోడ్డు నిర్మించకపోతే ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు. కావున తప్పనిసరిగా జాతీయ రహదారి డిజైన్ మార్చి సర్వీసురోడ్డు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. జాతీయ రహదారి ఉన్నతాధికారుల దృష ్టికి ఈసమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు రాజశేఖర్, లక్షలగౌడ్, భూషణం, వివిధ గ్రామాల రైతులు, నాయకులు పాల్గొన్నారు.

167-కె భూముల పరిశీలన

కొత్తపల్లె, మార్చి 4, ప్రభాతవార్తః కల్వకుర్తి నంద్యాల జాతీయ రహదారి 167-కె కు చెందిన ఎర్రమఠం, సిద్దమఠం భూములను తహశీల్దార్ ఉమా రాణి మంగళవారం పరిశీలించారు. ఈసందర ్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్‌హెచ్ 167-కె రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులు సుమారు 25మంది వరకు ధృవపత్రాలు ఇవ్వలేదన్నారు. వారికి చెందిన 18 ఎకరాల భూముల్లో ఎక్కడ నుండి ఎటువైపు రహదారి వెళ్తుందని ఫీల్డ్ విజిట్ చేసి పరిశీలన చేశామన్నారు. రైతుల వద్ద ఉన్న భూములకుచెందిన పత్రాలను పరిశీలించామని అందరు వారి పత్రాలను అధికారులకు ఇవ్వాలని సూచించామన్నారు. తహశీల్దార్‌తో పాటు డిప్యూటి తహశీల్దార్ పెద్దన్న, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 22 మంది ఎంపిక

నందికొట్కూరు,మార్చి 4,ప్రభాతవార్త: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళాలో 22 మంది ఉద్యోగ అర్హత సాధించారనికళాశాల ప్రిన్సిపల్ డా.ఆర్.సునీత తెలిపారు. మొత్తం మూడు కంపెనీలు పాల్గొన్నాయని అందులు మొత్తం 45 మంది హాజరు కాగా ఉద్యోగ అర్హత 22 మంది ఎంపిక అయ్యారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్ఎస్‌డిసి జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి కె.సుబ్బన్న, స్కిల్ హాబ్ కో-ఆర్డినేటర్ సి.వెంకటరమణ, యువతి యువకులు పాల్గొన్నారు,

ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడిన వాహనాల వేలం

కర్నూలు హాస్పిటల్, మార్చి 4, ప్రభాతవార్తః ఎక్సైజ్‌శాఖ నేరాల్లో పట్టుబడిన వాహనాలను 5వ తేది ఉదయం 10 గంటలకు వేలం ప్రక్రియ కొనసాగుతుందని వేలంలో పాల్గొనదలిచిన వారు ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ అధికారులు తెలిపారు.

విశిష్ట సంఖ్య అధారంగా ప్రభుత్వ పథకాలు

కొత్తపల్లె, మార్చి 4, ప్రభాతవార్తః విశిష్ట సంఖ్య అధారంగానే ప్రభుత్వ పథకాలు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంట భీమా, పంట నష్టపరిహారం లాంటి ప్రభుత్వ పథకాలు అందుతాయని మండల వ్యవసాయ అధికారి కె మహేష్ రైతులకు సూచించారు. ఆయన మంగళవారం ఆయన మండల పరిధిలోని ఎదురుపాడు, గోకవరం గ్రామాల్లో పొలం పిలుసో ్తంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ కంది సాగు ప్రస్తుతం పూత దశలో వచ్చేమచ్చల పురుగు నివారణకు నోవాల్యూరాన్ లేదా ఇండా ఇండక్సా కార్బో లేదా స్పైనోసాడ్ పురుగు మందులను మార్చి మార్చి పిచికారి చేసుకోవాలన్నారు. కంది పూత దశలో సరైన సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. పాడిపంటలు, మాసాంతపు పత్రిక కొరకు రైతులు సంవత ్సరం చందా రూ.300 చెల్లించి ప్రతినెల మ్యూగజైన్ పొందాలని వీటిలో వ్యవసాయ మరియు అనుబంధ రంగాల సంబంధించిన నూతన సాంకేతిక పరిజ్ఞానం పంటల యాజమాన్య పద్ధతులు ఉంటాయని వివరించారు. ఈకార్యక్రమంలో రైతు సేవా సిబ్బంది మహమ్మద్ షఫీ, ఇమ్రాన్, మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

కౌలు రైతు సంఘం నూతన కమిటీ ఎంపిక

తుగ్గలి,మార్చి 4,ప్రభాతవార్త: మండల పరిధిలోని పెండేకల్లు ఆర్.ఎస్.గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం నూతన మండల కమిటీ ఎంపిక అయినట్లుగాసిపిఐ పార్టీ గ్రామ కార్యదర్శి సూరారెడ్డి తెలిపారు.మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య,పెద్ద నరసింహ్ముడుహాజరయ్యారు. కౌలు రైతు సంఘం మండల అధ్యక్షుడుగా తలారి రంగడు, ఉపాధ్యాక్షుడుగా పెండేకల్లు నాగరాజు, కార్యదర్శిగా పెండేకల్లు మాబుపీరా, సహాయకార్యదర్శిగా టైలర్ లాలన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా కార్యదర్శి తెలిపారు. నూతన కమిటీ రైతుల సమస్యలపై పోరాడి వారి అండగా నిలవాలని వారుతెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు,ప్రతాప్,వినోద్,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

మందుబాబులకు అడ్డగా మారిన ఎస్.పి.జి.హైస్కూల్ గ్రౌండ్

నంద్యాల హాస్పటల్,మార్చి 4,ప్రభాతవార్త: విద్యార్థులకు విద్యాబుద్ధులు అంధించే దేవాలయమైన ఎస్.పి.జి.హైస్కూల్ గ్రౌండ్ నేడు చీకటి పడిందంటే చాలు మందుబాబులకు అడ్డగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు.పట్టణంలో పెద్ద మైదానం కావడంతో ఈ గ్రౌండ్‌లో రిటైర్డ్ ఉద్యోగులు,ఉద్యోగులు, విద్యార్థులుఉదయం సాయంత్రం రన్నింగ్, వాకింగ్ చేయడానికి పెద్ద సంఖ్యలో వస్తుంటారు. కాని ఇక్కడ మందుబాబులు రాత్రి ఇక్కడికి చేరుకొని తాగి ఇష్టానుసారంగా మద్యం బాటిళ్ళను, నీటి కవర్లు మైదానంలో పడేయడం వలన నడిచే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాక మందుబాబులు తరుచుగా ఇక్కడగొడవలు పడుతున్న, ఆసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న ఎవరు పట్టించుకోవడంలేదనే వివర్నలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైన సంభంధిత జిల్లా ఉన్నతాధికారులుస్పంధించి ఇక్కడ గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రాయలసీమ జిల్లాలకు కూడ మత్స్యకార భరోసా అందించాలి

– జాతీయ మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షులు

కర్నూలు విద్య, మార్చి 4, ప్రభాతవార్తః కూటమి ప్రభుత్వం ప్రాంతీయ వైశామ్యాలు వదలిపెట్టి రాయలసీమ జిల్లాలకు కూడ మత్స్యకా భరోసా అందించాలని బెస్త గ్యాస్ శ్రీనివాసులు అన్నారు. ఈమేరకు కర్నూలు పట్టణంలోని బి కా ్యంపు సమీపంలో గల పూలే భవన్‌లో ముఖ్యనేతల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లో కరువు కాటకాలతో మత్స్యకారులు వలసవెళ్తున్నారని చెరువులో కుంటలు నీటి వసతి లేక పూడీకతీయక చెరువులు, కుంటలు ఎండిపోవడంతో మత్స్యకారుల బ్రతుకుతెరువు కోసం వేరే ప్రాంతాలకు వలస వెళ్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులు, కుంటలు, రిజరా ్వయర్ నుంచి వచ్చే మత్స్యసంపదను కర్నూలు పట్టణంలో అమ్ముకోవడానికి ఇబ్బందిగా ఉందని నెల్లూరు మోడరన్ చేపల మార్కెట్ తరహాలో కర్నూలు పట్టణంలో కూడ మోడ్రన్ చేపల మార్కెట్ ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఎద్దుల వెంకటేష్, వివాహ పరిచయ వేదిక అధ్యక్షులు రాధకృష్ణ, పరమేష్, గోపాల్, రాజ, తెలుగు కన్నా, శ్యామ్, బెస్త సత్యనారాయణ, బెస్త కులసంఘం నాయకులు పాల్గొన్నారు.

మీ అందరి కృషిఫలితమే క్లస్టర్ యూనివర్శిటి

– వీసీ ఆచార్య డివిఆర్ సాయిగోపాల్

కర్నూలు విద్య, మార్చి 4, ప్రభాతవార్తః మీ అందరి కృషిఫలితమే క్లస్టర్ యూనివర్శిటి అభివృద్ధి అని వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ అన్నారు. మంగళవారం వీసీ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈసందర ్భంగా వీసీ ఆచార్య సాయి గోపాల్ మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్శిటి అభివృద్ధిలో మొదటి యూనివర్శిటిగా నేను భాగస్వామి కావడం నాపూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని ఈ యూనివర్శిటి రాష్ట్రంలోనే రాష్ట్రంలోనే కాక దేశంలోనే ఒక ప్రముఖ విశ్వవిద్యాలయంగా భవిష్యత్తులో వెలుగొందుతుందన్నారు. వీసీ నాలో నేను అనే తన ఆత్మకథ బుక్కును సభలో అవిష్కరించారు. సభాధ్యక్షులు సిల్వర్ జూబ్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.వివిఎస్ కుమార్ మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్శిటికి మొదటి వీసీ పరిపాలనపై మంచి అవగాహన ఉన్న వ్యక్తి వీసీగా రావడం వల్ల క్లస్టర్ యూనివర్శిటి ఇంత అభివృద్ధిచెందిందన్నారు. రిజిస్ట్రార్ డా.కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్లస్టర్‌యూనివర్శిటి దిన దినాభివృది ్ధచెందుతుండడంతో ఎంతో సంతోషంగా ఉందన్నారు. మాజీ రిజిస్ట్రార్ ఆచార్య శ్రీనివాసులు మాట్లాడుతూ అందరి సహకారంతో క్లస్టర్ యూనివర్శిటిని తమ వంతు అభివృద్ధి చేశామన్నారు.

బీసీ రుణాలు అర్హులందరికి ఇవ్వాలి

కర్నూలు హాస్పిటల్, మార్చి 4, ప్రభాతవార్తః కర్నూలు జిల్లాలో బీసీ రుణాలు అర్హులైన వారందరికి ఇవ్వాలని అఖిల భారత బీసీ రిజర్వేషన్ల పోరాట సమితి రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షులు జె చంద్రకళాబాయి కోరారు. బీసీ రుణాల కొరకు బడ్జెట్ పెంచాలని ప్రతి జిల్లాకు కనీసం 5 వేల యూనిట్లు ఇవ్వాలన్నారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 11 యూనిట్లు ఇస్తామని అధికారులు తెలుపుతున్నారు. సుమారుగా ఏడు వేల మందికి పైగా అప్లయి చేసుకున్నారు. బీసీ ప్రజలకు ఇవి ఏమాత్రం సరిపోవడం లేదు బీసీలు అధిక జనాబా, నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉంది. ముఖ్యంగా బ్యాంకు అధికారులు బిసిల పట్ల నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని బ్యాంకు అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారన్నారు. బీసీ రుణాలు పారదర్శకంగా పంపిణి చేసి ఆదుకోవాలనా ్నరు.

హోరాహోరీగా బాపురంలో కబడ్డీ పోటీలు

:- టోర్నమెంట్ విజేతగా గోనెగండ్ల జట్టు-రన్నరప్‌గా బాపురం జట్టు

పెద్దకడుబూరు,మార్చి 4,ప్రభాతవార్త : మండల పరిధిలోని బాపురం గ్రామంలో గంగాభవాణి దేవి రథోత్సవ వేడుకల సందర్భంగా గ్రామపెద్దల సహకారంతో నిర్వహించిన కబడ్డీ పోటీలు గత రెండ్రోజులుగా హోరాహోరీగా జరిగాయి. మంగళవారం ఫైనల్ మ్యాచ్‌లో గోనెగండ్ల-బాపురం జట్లు తలపడ్డాయి. బాపురం జట్టుపై గోనెగండ్ల జట్టు విజయం సాధించి టోర్నమెంట్ విజేతగా నిలిచింది. రన్నరప్‌గా స్థానిక బాపురం జట్టు నిలువగా మూడో స్థానంలో అలసందగుత్తి,నాల్గవ స్థానంలో బాపురం బిటీంలు నిలిచాయి. గోనెగండ్ల జట్టుకు మొదటి బహుమతి కింద రూ.20వేలు నగదు టిడిపి యువనేత మాధవరం రామిరెడ్డి,మండల కన్వినర్ బసలదొడ్డి ఈరన్నలు అందచేశారు. రెండోస్థానంలో నిలిచిన బాపురం జట్టుకు చిన్నతుంబళం టిడిపి సీనియర్ నాయకులు సిద్దప్ప ధని రూ.15వేలు అందచేశారు. మూడోస్థానంలో నిలిచిన అలసందగుత్తి జట్టుకు రూ.10వేలు నగదును గ్రామపెద్దలు అందచేశారు. నాల్గవ స్థానంలో నిలిచిన బాపురం బిటీం జట్టుకు గ్రామ సర్పంచ్ మాల బసమ్మ,శివలు రూ.5వేలు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ క్రీడలు క్రీడాకారుల మద్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఇలాంటి టోర్నమెంట్లలో తరచుగా క్రీడాకారులు పాల్గొనడం ద్వారా వారి ప్రతిభను చాటుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వీరేష్‌గౌడ్,నరసింహులు,లంబు హనుమంతు, మహదేవ,మదిరి చంద్ర,సిపిఎం నాయకులు హనుమంతు,ఆర్గనైజర్ నరసప్ప,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లులేని నిరుపేదలకు ప్రభుత్వ స్థలంలో ఇళ్ళపట్టాలు మంజూరు చేయాలి

కల్లూరు, మార్చి 4, ప్రభాతవార్తః పేదలకు ఇంటిస్థలాలు కేటాయించాలని సిపిఎం పార్టీ రెండు రోజులుగా చేపట్టిన భూ పోరాటంలో కల్లూరు మండల రెవిన్యూ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈసందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ కల్లూరు మండలంలో ప్రభుత్వ భూమి ఉన్నా వాటిని ఇల్లులేని ఎంతో మంది నిరుపేదలకు స్థలం మంజూరు చేసి ఇళ్ళపట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈప్రభుత్వం వచ్చిన తరువాత పేదలను పూర్తిగా మరిచిపోయిందని వారికి ఇచ్చిన హామిలు కూడ నెరవేర్చడం లేదని తెలిపారు. సిపిఎం పిలుపు మేరకు ఎంతో మంది నిరుపేదలు ఎండలకు ఆటోలకు డబ్బులు పెట్టుకొని అటు కోడుమూరు రోడ్డుకు, ఇటు కల్లూరు తహశీల్దార్ ఆఫీసుకు ఆగమేఘాల మీద చంటి బిడ్డలను వెంట వేసుకొని ఇళ్ళస ్థలాల కొరకు పరిగెత్తారన్నారు. ఈసందర్భంగా సిపిఎం నాయకులు గౌస్ దేశాయ్, రాముడు, సాయిబాబా పలువురు నాయకులు ఈ సమస్యను త్వరగా పరిష్కరించమని కల్లూరు తహశీల్దార్‌కు విన్నవించారు. ఈవిషయంపై కల్లూరు వార్త విలేఖరి తహశీల్దార్‌ను వివరణ కోరగా ఇళ్ళపట్టాలపై ధరఖాస్తు తీసుకోవడం జరిగిందని ఇల్లు లేనివారికి నిరుపేదలు ఏవరైనా వుంటే వారిని గుర్తించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను తెలియజేయడం జరుగుతుందని తదుపరి అధికారుల మేరకు చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

టీచర్‌పై వచ్చిన ఆరోపణలు అవాస్తవం

– సిఐటియు మండల కార్యదర్శి భీమేశ్వరి

మంత్రాలయం,మార్చి 4,ప్రభాతవార్త: మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో ఉన్న అంగన్‌వాడి సెంటర్ టీచర్‌పై ఏబివిపి నాయకులు అవాస్తవమైన ఆరోపణలు చేస్తున్నారని సిఐటియు మండల కార్యదర్శి టి.భీమేశ్వరి అన్నారు.మంగళవారం వారు మాట్లాడుతూ అంగన్‌వాడి టీచర్‌లు,ఆయాలు చాలీచాలని వేతనాలతో జీవనం చేస్తున్నామన్నారు.ఇందులో రాజకీయ వేధింపులు తట్టుకొని,పిల్లలు, బాలింతల పోషణ చేస్తున్నామన్నారు.కానీ కొ ంతమంది నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా ప్రజాసంఘాల పేరుతో అంగన్‌వాడీలను వేధింపులకు పాల్పడుతున్నారన్నారు.మరోమారు అంగన్‌వాడీపై అసత్యమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని,సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీచర్‌లు ప్రమీలమ్మ,శ్వేత,ఇందిర,కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో విధ్యార్థినీల ప్రతిభ

– ప్రత్యేకంగా అభినందించిన ప్రిన్సిపల్

మంత్రాలయం,మార్చి 4,ప్రభాతవార్త: మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో ఉన్న కెజిబివి పాఠశాలలో చదువుతున్న విధ్యార్థినీలు పవర్ లిఫ్టింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపల్ శాంతి మంగళవారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వైష్ణవి,లత,మైథిలి,జయశ్రీ,పూజ 8వ తరగతి చదువుతున్న నందిని,శిల్ప,జ్యోతి 7వ తరగతి చదువుతున్న హిందు,సునిత తదితర 13మంది విధ్యార్థినీలు ఈనెల 1,2వ తారీఖుల్లో వైజాగ్‌లో జరిగిన పోటీల్లో ప్రతిభ కనపరచారన్నారు.ఉత్తమ ప్రతిభ కనపరచిన విధ్యార్థినీలను ప్రిన్సిపల్ శాంతి పాఠశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

ఆరవతరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

రుద్రవరం, మార్చి 4, ప్రభాతవార్త

రుద్రవరం ఆదర్శపాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి ఆరవతరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు తెలిపారు. ఈనెల 24 నుంచి 31వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆరవ తరగతిలో ప్రవేశం కొరకు ఎంట్రన్స్ పరీక్ష ఉంటుందన్నారు. 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉచితంగా ఆంగ్లమాద్యమంలో చదువుటకు ఇది ఒక మంచి అవకాశమన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 20న ఎంట్రెన్స్ పరీక్ష ఉంటుందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి ఓసి, బిసిలకు రూ.150 ఎస్‌సి, ఎస్‌టిలకురూ.75 రుసుము చెల్లించాలన్నారు. ఆన్‌లైన్, నెట్‌సెంటర్, స్మార్ట్‌ఫోన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు ఫారాలను రుద్రవరం ఆదర్శపాఠశాలలో అందజేయాలని కోరారు. వివరాలకు ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు సెల్ నెంబరు 9849215838కి సంప్రదించాలన్నారు. హెచ్‌టిటిపిఎస్ //ఎపిఎంఎస్.ఎపిసిఇఎస్ఎస్ఎస్.ఇన్/కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలి

– దేవనకొండలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించిన వ్యవసాయాధికారి

దేవనకొండ, మార్చి04, ప్రభాతవార్త; రైతులు వ్యవసాయ అధికారుల సలహాలను పాటించి అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయాధికారి (ఏఓ) సి.హెచ్.సురేష్‌బాబు సూచించారు. ఈ మేరకు మంగళవారం మండలకేంద్రమైన దేవనకొండలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ వేరుశనగ పంటలో సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. అలాగే తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించే సూచనలు రైతులకు తెలియజేశశరు. అదేవిధంగా ఫార్మర్ యూనిక్ ఐడీ కోసం మండలంలో 14 వేల మంది రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందన్నారు. ఇంకా దాదాపు 3500 మంది రైతులు వీలైనంత త్వరగా చేయించుకోవాలని తెలియజేశశరు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద 469 మంది రైతులు ఈ కేవైసీ చేయించుకోకపోవడంతో పీఎం కిసాన్ డబ్బు పడలేదన్నారు. వీలైనంత త్వరగా వారు ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రంగన్న, మల్లికార్జున, అబ్దుల్‌సలాం, వీహెచ్ఏ రంగాచారి, రైతులు పాల్గొన్నారు.

పచ్చిరొట్టె ఎరువులతో అధికదిగుబడులు సాధించవచ్చు

చాగలమర్రి, మార్చి 4, ప్రభాతవార్త

రైతులు పచ్చిరొట్టె ఎరువులతో సాగుచేసిన పంటల్లో అధికదిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ సూచించారు. మంగళవారం మండలంలోని పెద్దవంగలి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ వరి, సజ్జ పంటలలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలను తెలియజేశారు. సమగ్రపంటల యాజమాన్యంలో భాగంగా రైతులు పంటకోత అనంతరం పంట అవశేషాలను కాల్చివేయకుండ నేలలో టిల్లర్‌తో కలియదున్నాలన్నారు. ఇలా చేయడం వల్ల భూమి గుల్లబారి సేంద్రీయ కర్బనం ద్వారా ఇతర పోషకాలు భూమి నుంచి మొక్క తీసుకుంటుందన్నారు. కేవలం రసాయనిక ఎరువులపై ఆధారపకుండ జీవన ఎరువులు, పచ్చిరొట్టె ఎరువులువాడడకం ద్వారా సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. తద ్వారా పెట్టుబడి తగ్గడంతో పాటు నేల ఆరోగ్యం కాపాడవచ్చునని తెలిపారు. తదుపరి హరిక్రిష్ణ అనే రైతు ప్రకృతి వ్యవసాయపద్ధతులను, అనుభవాలను రైతులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

రుద్రవరం, మార్చి 4, ప్రభాతవార్త : పాల్గుణ మాస ప్రారంభ సందర్భంగా యోగిప్రబోధానంద యోగపీఠం స్థాపించిన ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరస్వామి రచించిన 100 ఆధ్యాత్మిక రచనలను త్రైతసిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక గిద్దలూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం నంద్యాల జిల్లా రుద్రవరం మండలంలోని డి.కొట్టాల గ్రామంలో ఇంటింటి పరిచయ కార్యక్రమం ఏర్పాటుచేసి ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా పండుగ అంటే ఏమిటి, జ్ఞాని, జ్ఞానమును గురించి వివరించారు. పాల్గుణ మాస విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంత ప్రబోధ సేవాసమితిఇ ఇందూ జ్ఞానవేదిక గిద్దలూరు కమిఇటీ సభ్యులు శివకుమార్, సుభాషిణి, పుల్లమ్మ, భాగ్యమ్మ, లీలనారాయణ, కాదర్, శేఖర్, పాల్గొన్నారు.

బిజినవేములలో 6న విగ్రహాల ప్రతిష్టా మహోత్సవం

నందికొట్కూరు,మార్చి4,ప్రభాతవార్త: మండల పరిదిలోని బిజినవేములగ్రామంలో విగ్రహాల ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాలు మంగళవారం ప్రారంభమయ్యాయి.5వ తేదీ ప్రాతుకాల పూజ, యంత్రాభిషేకములు, హోమం, విగ్రహాముల గ్రామోత్సవం,6వ తేదీ శ్రీఆంజనేయస్వామి వారి దేవాలయప్రాంగణంలో శ్రీగణపతిసహిత, శ్రీలక్ష్మి సత్యనారాయణస్వామి,శ్రీవీరాంజనేయస్వమి, శ్రీసీతారామలక్ష్మణ హానుమత్ విగ్రహా సహిత,హానుమత్ ధ్వజ,వృషభ,ఆలయ శిఖర,శ్రీరాధకృష్ణ,వీరబ్రంహేంధ్రస్వామి వార్త ప్రతిష్టా మహోత్సవం జరుగుతుందని గ్రామ సర్పంచ్ రవియాదవ్, కార్యనిర్వాహాకులు తెలిపారు.

అంతరాష్ట్ర పెద్ద బండలాగుడు పోటీలు : బిజినవేముల గ్రామంలో విగ్రహాల ప్రతిష్టా మహోత్సవాలలో భాగంగా మంగళవారం అంతరాష్ట్ర పెద్ద బండలాగుడు పోటీలను సర్పంచ్ రవియాదవ్, టిడిపి నాయకులు ప్రారంభించారు.ఈ పోటీలలో గెలుపొందిన జట్లకు 1,2,3,4,5,6,7,8,నగదు బహుమతులు రూ.50వేలురూ.40,వేలు,రూ.30వేలు, రూ.20వేలు, రూ.10 వేలు,రూ.6వేలు,రూ.5వేలు,రూ.3 వేలు దాతల సహకరంతో నగదు బహుమతుల ఇవ్వబడడుతాయని సర్పంచ్ తెలిపారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

– హోలహర్వి, అర్ధగిరి గ్రామాల్లో పొలంబడి కార్యక్రమం

హోలహర్వి, మార్చి04, ప్రభాతవార్త; రైతులు పంటల సాగులో సస్యరక్షణ చర్యలు పాటిస్తే అధిక దిగుబడులు సాధిస్తారని ఏఓ శివశంకర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని హోలహర్వి, అర్ధగిరి గ్రామాల్లో ఆయన పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రబీలో సాగుచేసిన పంటలను పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు తెలియజేశారు. అనంతరం హోలహర్వి రైతు సేవా కేంద్రంలో రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు ప్రతియేటా పంట మార్పిడి చేయాలని సూచించారు. పంట మార్పిడి వల్ల సాగుచేసిన పంటలకు ఎలాంటి తెగుళ్లు వ్యాప్తి చెందవన్నారు. ఖరీఫ్, రబీ సీజన్‌లలో సాగుచేసిన పంటలకు రైతులు ఈ క్రాప్ నమోదు చేయించుకుంటే పంట నష్టపరిహారం, పంటలబీమా తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఇంద్రజ, విజయ్, రైతులు పాల్గొన్నారు.

నేడే మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

తుగ్గలి,మార్చి 4,ప్రభాతవార్త: ఈ నెల 5వ తేదీన తుగ్గలి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎం.పి.పి.అద్దంకి ఎర్ర నాగప్ప అధ్యక్షతన నిర్వహించబడుతుందనిఎం.పి.డి.వో విశ్వమోహన్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే సమావేశానికి ప్రజా

ఘనంగా గాదిలింగేశ్వరస్వామి.. జోడు రథోత్సవాలు

- స్వామివార్లకు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించిన పోలీసులు
- రథోత్సవాల్లో గాదిలింగేశ్వరస్వామిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

హాలహర్వి, మార్చి04, ప్రభాతవార్త; మండలంలోని గూళ్యం గ్రామంలో మంగళవారం శ్రీ గాదిలింగేశ్వర, సిద్ధలింగేశ్వరస్వామివార్ల జోడు రథోత్సవ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాల సందర్భంగా స్వాములవారికి ఆకు పూజలు, పంచామృతాభిషేకం, జలాభిషేకం, గణపతిపూజ తదితర విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి మంగళహారతులు, నందికోలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గొడుగులతో గండ దీపోత్సవం నిర్వహించారు. జై శరణ గాదిలింగేశ్వర అంటూ స్వామివారి కుంభోత్సవం నిర్వహించారు. జోడు రథోత్సవ ఉత్సవాల్లో గొరవయ్యల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. గాదిలింగేశ్వర, సిద్ధలింగేశ్వరస్వా ముల ఉత్సవ మూర్తులను పల్లకిలో ఊరేగించారు. ఆలయ పూజారులు మల్లన్న, ఆలయ కమిటీ ఈఓ రాధాకృష్ణ రథోత్సవాలకు పూజలు నిర్వహించారు. ఉత్సవ మూర్తులను రథాలపై ప్రతిష్ఠించారు. గ్రామపెద్ద రఘునందనగౌడ్, రాఘవేంద్రస్వామి, ఆలయ కమిటీ సభ్యులు మల్లన్న, ఈఓ రాధాకృష్ణలు రథాలకు పూజలు నిర్వహించారు. జై శరణ గాది లింగేశ్వర, సిద్ధలింగేశ్వర అంటూ భక్తుల జయ జయ ధ్వనులతో స్వామివారి రథ చక్రాలు ముందుకు కదిలాయి. ఎదురు బసవన్నగుడి వరకు రథాలను లాగారు. అక్కడ బసవన్నకు పూజలు చేసి తిరిగి రథాలను యదాస్థానంలో లాగారు. జోడు రథోత్సవ ఉత్సవాలను తిలకించేందుకు ఆంధ్ర, కర్నాటక భక్తులు లక్షలాది మంది తరలివచ్చారు. భక్తులతో గూళ్యం గ్రామం గాదిలింగేశ్వరస్వామి నామస్మరణతో మార్మోగింది. ఉత్సవాలు సందర్భంగా హాలహర్వి, బావురం గ్రామాల మార్గాల్లో బభ్తులకు అన్నదాన కారక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలూరు సీఐ వెంకటేశ్వర్లు, హాలహర్వి ఎస్ చంద్ర భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు.

ఉభయకాయం రాకుండా జాగ్రత్త పడాలి: డాక్టర్ తిరుపతి..

మిడుతూరు మార్చి 4 ప్రభాతవార్త: ఉభయ కాయం రాకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా చిన్నారులు, యువత ఇలాంటి సమస్యలపై అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని మిడుతూరు సర్వజన వైద్యశాల డాక్టర్ తిరుపతి అన్నారు. మిడుతూరు లోని శ్రీలక్ష్మి చెన్నకేశవ పాఠశాలలో మంగళవారం ప్రపంచ ఉభయ కాయ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా ప్రతి ఒక్కరూ ఉభయ కాయం బారిన పడకుండా జాగ్రత్త పడాలని, వ్యాయామం, క్రమశిక్షణ, ఆహారపు అలవాట్లు, ఇలా మంచి పద్ధతులను అలవాటు చేసుకుని జాగ్రత్త పడాలన్నారు. ఉభయ కాయం వల్ల జరిగే నష్టాలు, అనర్థాల గురించి డాక్టర్ మరిన్ని విషయాలు వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ అధికారి మూర్తుజావలి, ఎంఈఓ శ్రీనాథ్, పాఠశాల కరస్పాండెంట్ శివ కిరణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సదస్సులు వినూత్న ఆలోచనలకు వేదికలు

పాణ్యం మార్చి 4 ప్రభాతవార్త: సాంకేతిక సదస్సులు యువ ఇంజనీర్ల వినూత్న ఆలోచనలకు వేదికలవుతాయని మద్రాసు ఐఐటి ప్రొఫెసర్ డాక్టర్ పి సుబ్బారావు పేర్కొన్నారు. ఆర్ జి యం ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో జాతీయస్థాయి విద్యార్థి శంభోశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ ఇంజనీర్లు తమ ప్రతిభను ఆలోచనలు ప్రదర్శించేందుకు ఈ సదస్సులు ఎంతో తోడ్పాటు నందిస్తాయన్నారు హైడ్రోలాజికల్ మోడలింగ్ సిస్టం అనేది వర్షపాతం ప్రవాహ ప్రక్రియలను విశ్లేషించడానికి నీటి వనరులను సమర్థవంతంగా నిర్వహించడానికి యునైటెడ్ స్టేట్స్ ఆర్మీ కార్స్ ఆఫ్ ఇంజినీర్స్ అభివృద్ధి చేసిన శక్తివంతమైన సాఫ్ట్వేర్ అన్నారు వరద అంచనా పట్టణ నీటిపారుదల రూపకల్పన రిజర్వాయర్ నిర్వహణ వాతావరణ మార్పు అధ్యయనాలలో ఇది కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. మురికి నీటి వ్యవస్థల రూపకల్పనలో రిజర్వాయర్ కార్యకలాపాలను ఆప్టిమైజ్ చేయడంలో కరువు ప్రమాదాలను అంచనా వేయడంలో ఇంజనీర్లు విధాన రూపకర్తలకు ఇది సహాయపడుతుందన్నారు జల విద్యుత్ ప్రాజెక్టులు పర్యావరణ పరిరక్షణ వాటర్ షెడ్ నిర్వహణలో విస్తృతంగా ఉపయోగించబడుతుందన్నారు నేటి వనరుల ప్రణాళిక విపత్తు నివారణకు అవసరమైన సాధనంగా పనిచేస్తున్నారు సురక్షితమైన స్థితిస్థాపకంగా ఉండే సమాజానికి ఇది భరోసా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్ హెచ్ ఓ డి డాక్టర్ జి శ్రీనివాసులు కన్వీనర్ వి మధు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా సంజీవరాయుడు రథోత్సవం

పత్తికొండ,మార్చి 4,ప్రభాతవార్త: మండల పరిధిలోని జూటూరు గ్రామంలో వెలసిన సంజీవరాయుడు రథోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. జూటూరు గ్రామంలో సంజీవరాయస్వామి రథోత్సవం సంధర్భంగా గ్రామ నాయకుల ఆధ్వర్యంలో స్వామివారి గుడి దగ్గరకు ఊరేగింపుగా వెళ్ళి స్వామివారిని దర్శించుకొని రథానికి టెంకాయలు కొట్టి నియోజవకవర్గంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నారు. అనంతరం రథాన్ని పురవీధుల గుండా భక్తాదులతోఊరేగించారు. స్వామివారిని దర్శించుకునేందుకు చుట్టుప్రక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా సి.ఐ.జయన్న ఆధ్వర్యంలో గట్టి పోలీసు భంధోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయశ్రీ,మాజీ సర్పనంచ్ ఈశ్వరప్ప, టిడిపి నాయకులు బాస్కరెడ్డి,మాజీ మండల కన్వీనర్ విజయమోహన్‌రెడ్డి, వైసిపి నాయకులు జయచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

6న ఛలో విజయవాడ ఆశవర్కర్లు

నందికొట్కూరు,మార్చి 4,ప్రభాతవార్త: ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికై ఈ నెల6న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియూ నాయకులు పిలుపు నిచ్చారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆశవర్కర్లు స్తానిక ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా చేసి వైద్యాధికారి డా.దివ్యకు వినతి పత్రంఅందజేశారు.అనంతరం సిఐటియు పట్టణ కార్యదర్శి టి.గోపాలక్ష్మి మాట్లాడుతు ఆశ వర్కర్లకు కనీస వేతనం చెల్లించాలని,కమ్యూనిటీ హెల్త్ వర్కర్‌ని ఆశ వర్కర్‌గా మార్పు చేయాలని,ప్రభుత్వ సెలవులు క్యాజువల్ సెలవులను వేతనంతో కూడిన వెటర్నటీ రికార్డ్స్ వయోపరిమితి 62కు పెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ఇన్సూరెన్స్ మట్టి ఖర్చులు తదితర ఒప్పంద జీవోలకై 6న ఛలో విజయవాడలో జరిగే రాష్ట్ర సదస్సులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లునజీర్నిసా, రంగమ్మ, మంజుల, పరమేశ్వరి, అనసూయమ్మ, ఉమావతి,జ్యోతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

– పశువైద్యాధికారి డాక్టర్ శృతికీర్తి

పగిడ్యాల, మార్చి 4,ప్రభాతవార్త : పశువుల గాలికుంటు నివారణటీకాలు చేయించాలనీ పగిడ్యాల పశువైద్యాధికారి డాక్టర్ శృతికీర్తి అన్నారు. జాతీయ పశువ్యాధినియంత్రణ పథకం కింద పగిడ్యాలలో మంగళవారం పశువులకు టీకాలు వేశారు. ఈసందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శృతి కీర్తి మాట్లాడుతూ మార్చి నెల 1వతేదీ నుండి 29వ తేదీవరకు గాలికుంటు నివారణకు టీకాలు వేయడం జరుగుతుందన్నారు. పగిడ్యాల పశువైద్యకేంద్రానికి 700టీకాలు కేటాయించడం జరిగిందనీ, ఇందులో భాగంగా నిర్దేశించిన షెడ్యూల్డు ప్రకారం పగిడ్యాలలో టీకాలు వేయడం జరిగిందన్నారు. గాలికుంటు వ్యాదినుండి వచ్చే నివారణ నష్టాల గురించి తెలియజేశారు. పశుపోషకులు తమ పశువులకు ఆరునెలలు దాటిన ప్రతి దూడకు టీకాలువేయించాలనీ తద్వారా వ్యాధిప్రజభలకుండా వుంటుందన్నారు. ఈ టీకాలు పశువైద్యకేంద్రాల్లో ప్రతి రైతుకు అందుబాటులో ఉంటాయనీ పశువైద్యాధికారి డాక్టర్ సృతి కీర్తి తెలిపారు. పశుసంవర్ధకసహాయకుడు తిరుపతయ్య, గోపాలమిత్ర ఉశేనయ్య, పాల్గన్నారు.

నాటుసారా రహిత గ్రామంగా తీర్చిదిద్దుదాం...

– సారా వల్ల జీవితాలు ఛిద్రం...

– తిరుపాడులో ప్రజలకు అవగాహన కల్పించిన ఎక్సైజ్ పోలీసులు

గడివేముల, మార్చి04, ప్రభాతవార్త; నాటుసారా రహిత గ్రామంగా తిరుపాడు గ్రామాన్ని తీర్చిదిద్దుతామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీసులు గిరిబాబు, యుగంధర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం నవోదయంలో భాగంగా ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని తిరుపాడు గ్రామంలో ఎక్సైజ్ అధికారులు, పోలీసులు పర్యటించారు. గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామంలోని ప్రజలకు సారా వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సారా తాగడం వల్ల అనారోగ్యాలకు గురవుతారన్నారు. సారా తయారీ, సరఫరా, అమ్మడం, కొనుగోలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. సారా వల్ల కుటుంబాలు విచ్ఛిన్నమవుతాయన్నారు. పోలీసు కేసుల్లో ఇరుక్కుని జీవితాలను నాశనం చేసుకోరాదన్నారు. ప్రజల్లో మార్పు రావాలని సూచించారు. ఎవరైనా సారా తయారీకి పాల్పడినా, అమ్మినా అలాంటి వారి సమాచారాన్ని తమకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

అనుమతి లేని డయాగ్నోస్టిక్ సెంటర్లను సీజ్‌చేయాలి

కర్నూలు హాస్పిటల్, మార్చి 4, ప్రభాతవార్త:

ప్రభుత్వ అనుతి లేకుండా కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు నడుపుతున్న డయాగ్నొస్టిక్ సెంటర్లను సీజ్ చేయాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బి నాగరాజు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్నలు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో చాల మంది ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వ అనుమతి లేకుండా అర్హతలేనటువంటి వ్యక్తులు డయాగ్నొస్టిక్ సెంటర్లను ఏర్పాటు చేసుకొని వైద్యపరీక్షలు నిర్వహిస్తు ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుతున్నారని వీటిపై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారుల దృష్టికి పలుమారుల తీసుకెళ్లినా వైద్యాధికారులు, జిల్లా కలెక్టర్లు మారిపోతున్నారు తప్ప అనుమతి లేని డయాగ్నొస్టిక్ సెంటర్లపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే అమాయక ప్రజలు వైద్యపరీక్షల కోసం అధిక వ్యయం చేయాల్సివస్తుందని వారు అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ అనుమతి లేకుండా అనుమతి లేకుండా వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డయాగ్నొస్టిక్ సెంటర్లను వెంటనే సీజ్ చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ప్రభుత్వ అనుమతి లేని డయాగ్నొసి ట్క్ సెంటర్లపై ప్రత్యక్షదాడులుచేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు చంటి, కృష్ణ, శ్రీకాంత్, అఖీల్, సూర్య, మధు, శ్రీను, శివుడు, ప్రభాకర్, బద్రి, శివ, శివాజీ, రాజశేఖర్, సయ్యద్ హసన్ తదితరులు పాల్గొన్నారు.

పశువైద్యాధికారి డాక్టర్ శృతికీర్తి

గాదిలింగేశ్వరస్వామివారిని దర్శించుకున్న వైఎస్సార్సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ

– రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా గెలిచేది వైఎస్సార్సీపీ పార్టీనే...

– వైఎస్సార్సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ

హాలహర్వి, మార్చి04, ప్రభాతవార్త; మండలంలోని గూళ్యం గ్రామంలో మంగళవారం జరిగిన శ్రీ గాదిలింగేశ్వరస్వామి జోడు రథోత్సవాల సందర్భంగా వైఎస్సార్సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ స్వామివార్లను దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గాదిలింగేశ్వరస్వామి ఆశీర్వాదంతో ప్రతిఒక్కరూ చల్లగా ఉండాలని దేవుడిని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. టీడీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు అవలంభిస్తుందని విమర్శించారు. వైఎస్సార్సీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేసి వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచిపోయి అక్రమ అరెస్టులు చేయడం తగదన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాల పేరుతో జ్రలను మోసం చేశశడన్నారు. సూపర్ సిక్స్ పథకాలత్లో ఒక్క పథకాన్ని అయినా సక్రమంగా అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణణ కల్పిస్తామని చెప్పిన హామీలను గాలికి వదిలేశారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల్లో పూర్తిగా విశ్వాసం కోల్పోయిందన్నారు. ప్రభుత్వంపై తిరుగుబాటుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైఎస్సార్సీపీ అత్యధిక స్థానాల్లో గెలవడం ఖాయమని, సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికకావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు చంద్రమోహన్, గూళ్యం వీరేశసప్ప, మారెప్ప, యల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా శ్రీ గంగాభవాని దేవి రథోత్సవ వేడుకలు..!

:– కర్ణాటక,తెలంగాణ నుండి భారీగా హాజరైన భక్తులు

:– భక్తులను ఆకట్టుకున్న క్రీడాపోటీలు,సాంస్కృతిక కార్యక్రమాలు

పెద్దకడుబూరు,మార్చి 4,ప్రభాతవార్త : మండల పరిధిలోని చిన్నతుంబళం పంచాయతీ మజార గ్రామమైన బాపురంలో కొలిచే వారికి కొంగుబంగారంగా పేరుప్రఖ్యాతలు గాంచిన శ్రీ గంగాభవాణి దేవి రథోత్సవ వేడుకలు కనుల పండువగా అంగరంగ వైభవంగా మంగళవారం జరిగాయి. ఆలయ పీఠాధిపతి బసలింగమ్మ అవ్వ ఆధ్వర్యంలో అమ్మవారికి ఉదయం నుండి భక్తులు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం భారీ భక్తజనసందోహం మద్య అమ్మవారిని ఆలయం నుండి పల్లకిలో ఊరేగింపుగా తీసుకొచ్చి రథోత్సవంపై కూర్చోబెట్టి ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేలాదిమంది భక్తుల కరతాళ ధ్వనుల మద్య సాయంత్రం రథోత్సవాన్ని లాగారు. రథోత్సవాన్ని చూడడానికి కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాల నుండి ప్రత్యేక వాహనాల్లో భక్తులు తరలివచ్చారు. రథోత్సవంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఎస్ఐ నిరంజన్‌రెడ్డి ఆద్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. రథోత్సవం సందర్భంగా అమ్మవారిని టిడిపి,వైసిపి నాయకులు,ప్రజా ప్రతినిధులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాల బసమ్మ,వైస్ ఎంపిపి ముత్తమ్మ,టిడిపి నాయకులు సిద్దప్ప,వీరేష్‌గౌడ్,నరసింహులు, హనుమంతు, మహదేవ, నరసప్ప,చంద్ర పాల్గొన్నారు. అలాగే వైసిపి నాయకులు మణిగర్ రవీంద్ర,రాజేంద్ర,హనుమంతరెడ్డి, యల్లప్ప,లక్ష్మన్న,మహదేవ్,కడుబూరు,వీరేష్,బొడ్డన్న,బ్రహ్మయ్య,గ్రామపెద్దలు,భారీ సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కమణీయం చెంచులక్ష్మీ ఓబులేశ్వరస్వాముల కళ్యాణ మహోత్సవం

ఆస్పరి,మార్చి 4,ప్రభాతవార్త: మండల పరిదిలోని తొగలగల్లుగ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీభూనీల చెంచులక్ష్మి సమేత శ్రీఓబులేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం గురువారం స్తానిక శ్రీఆంజనేయస్వామి దేవాలయ ఆవరణంలో కమణీయంగా జరిగింది. ఉదయం పూజారులు వీరనర సంహ్మాయ్యస్వామి, సత్యనారాయణస్వామి, లక్ష్మినారాయణ స్వామి, చెన్నకేశవ,రఘు,రాజగోపాల్ స్వామిలు ఉదయం 9గంటలకు ఓబులేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలునిర్వహించి 10నుండి 11.30 గంటల సరియగు వృషభ లగ్న భుభపూస్కారాంశము నందు స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించారు. కళ్యాణానికి చుట్టు ప్రక్కల గ్రామాలైన దొడగొండ,యాటకల్లు,తంగరడోణ నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. సాయంత్రం ఏడు గంటలకు ప్రభావళి,నిలబెట్టారు.రాత్రి నందికోలు సేవ,పల్లకిసేవ,భజన, సాంస్కృతిక కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంజినయ్య, గ్రామపెద్దలు,లక్ష్మన్న,ఈరన్నఆచారీ, అహోబిలం మాజీ సర్పంచ్ కృష్ణ, సుదర్శన్, చిట్టెన్న, జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

పగిడ్యాల, మార్చి 4,ప్రభాతవార్త : ఆశవర్కర్ల సమస్యలను పరిష్కారం కోసం ఈనెల 6వతేదీన నిర్వహిస్తున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జమ్రప్రదం చేయాలనీ వ్యాకాస జిల్లా సహాయ కార్యదర్శి పి.పక్కీర్ సాహెబ్ పిలుపు నిచ్చారు. ఆశవర్కర్ల సమస్యలు పరిష్కచించాలనీ కోరుతూ ఆర్యోశాఖ అధికారి వై.అనిల్‌కుమార్ కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వ్యాకాస జిల్లా సహాయ కార్యదర్శి పి.పక్కీర్‌సాహెబ్ సిఐటియు జిల్లా నాయకులు గోపాల కృష్ణ మాట్లాడుతూ ఆశవర్కర్లు సమాజంలో విస్రతమైన సేవలు అందిస్తున్నారన్నారు. కోవిడ్ కాలంలో వారు చేసిన కృషిని వైద్యఆరోగ్యశాఖ గుర్తించిందన్నారు. ప్రాణాలకు తెగించి కోవిడ్ సేవలనందించిన ఆశవర్కర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. 2023 డిశంబరు నెలలో ఆశవర్కర్లతో చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ ఈనెల 6న రాష్ట్రకమిటీ చలో విజయవాడకు పిలుపు నిచ్చిందన్నారు. ఈ కార య్రక్రమంలో బి శోభారాణి, బి.రమణమ్మ, రాణి, గిరిజ, జి.సరోజమ్మ, బి.సుజాత, సాలమ్మ, లలితమ్మ, సురేఖ, తదితర ఆశావర్కర్లు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికడదాం

బనగానపల్లె, మార్చి4, ప్రభాతవార్త: బాల్య వివాహాలను అరికట్టేందుకు అందరం కృషి చేద్దామని ఐసీడీఎస్ సీడీపీవో ఉమామహేశ్వరి అన్నారు. ఈ మేరకు ఉమామహేశ్వరమ్మ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం మార్చి 1వ తేది నుండి 8వ తేది వరకు ఐసీడీఎస్ ఉద్యోగులు మహిళా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీపీడీవో ఉమామహేశ్వరమ్మ, తహసీల్దార్ బత్తుల నారాయణరెడ్డి, ఎంపిడివో బి.వి.రమణ, వ్యవసాయాధికారి సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం పై అవగాహన కల్పించారు. మనమందరం బాల్య వివాహాలను అరికట్టాల్సిన అవసరముందన్నారు. బాల్య వివాహాలను అరికట్టాల్సిన అవసరం వయోనులైన ప్రతిఒక్కరి పై ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎడ్యుకేషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజేస్ కార్యక్రమంలో సంతకాలు సేకరణ మరియు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం అడ్డాకుల శ్రీనివాసులు, ఎంఈవో స్వరూప, శ్రీనివాసులు, మండలస్థాయి అధికారులు మరియు ఎంఎస్‌కేలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు చిట్టెమ్మ, లక్ష్మిశైలజ, సాకమ్మ, కె.జమీలా, ఆర్ఐ రాఘవేంద్రరావు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

మా భూసమస్యను పరిష్కరించండి సారూ

– తహశిల్దార్‌కు సుంకేశ్వరి రైతుల విన్నపం

మంత్రాలయం,మార్చి 4,ప్రభాతవార్త: మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామ రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యను పరిష్కరించాలని సంబంధిత రైతులు మంగళవారం తహశిల్దార్ రవికి విన్నవించారు.ఈ సందర్భంగా రైతులు దబ్బల రామాంజినేయులు,తలారి చిన్నారెడ్డిలు మాట్లాడుతూ మా భూసమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించామన్నారు. గ్రామంలోని స.నం 101-1లో సుమారు 5.46 ఎకరములభూమిని ప్రభుత్వం 2023లో మాకు ఇచ్చిందన్నారు.వీటిపై పట్టాలు.పాస్‌బుక్‌లు ఉన్నాయన్నారు.అయితే మాపొలం పక్కనున్న రైతులు మల్లికార్జున కుటుంబీకులు వారిపొలంలో దున్నకుండా మాపొలం కూడా ఆక్రమించి దున్నినట్లు తెలిపారు.ఈ విషయంపై జల్లా కలెక్టర్‌కు కూడా తెలియజేశామన్నారు.కావున మాపక్కనున్న రైతుల బారినుండి మా పొలాన్ని కాపాడి మాకు న్యాయం చేయాలని కోరామన్నారు.ఇందుకు తహశిల్దార్ తప్పకుండా మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.వీరివెంట విఆర్ఓ ఆనందు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు బహుమతులు

ఆలూరు,మార్చి 4,ప్రభాతవార్త

ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో నిర్వహించిన ప్రజ్ఞ వికాసం పదో తరగతి మోడల్ పరక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందచేసినట్లు గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సుజాత,మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మైనలు తెలిపారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఉమేష్ అధ్యక్షతన ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలపై అవగాహన కోసం,పబ్లిక్ పరీక్షల పట్ల భయాందోళన చెందకుండ విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పరీక్షలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. ఇలాంటి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువుపై శ్రద్ధ వహించి మంచి మార్కులు సాధించాలన్నారు. పరీక్షలు రాసేటప్పుడు ఏమాత్రం భయం వద్దన్నారు. ఏదైనా సాధించాలన్నా పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని,మంచి అవకాశాలు వస్తాయన్నారు. ఉపాధ్యాయులు గిరియ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు యశ్వంత్,హనుమంతు,భాజా పాల్గొన్నారు.

స్వామివారికి వెండి నాగపడిగా విరాళం..

పాణ్యం మార్చి 4,ప్రభాతవార్త: మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి మంగళవారం రైతు నగర్ కు చెందిన గాదంశెట్టి శ్రీనివాసులు వారి కుటుంబ సభ్యులు ఒక కేజీ 50 గ్రాములు వెండి నాగపడిన స్వామివారికి అందించినట్లు ఆలయ అధికారి రామకృష్ణ తెలిపారు స్వామివారు వారి ఇంటి ఇలవేల్పు కావడంతో నాగపడిగా అందజేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో అర్చకులు గణేష్ స్వామి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో ఉన్నత విద్యకు అధిక నిధులు కేటాయించాలి

కర్నూలు విద్య, మార్చి 4, ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టె బడ్జెట్‌లో ఉన్నత విద్యకు అధిక నిధులు కేటాయించాలని, కామన్ పీజీ సెట్‌ను తక్షణమే రద్దుచేసి పీజీ ప్రవేశపరీక్షలను యూనివర్శిటీలకే అప్పజెప్పాలని, యూజిసి ముసాయిదాను తక్షణమే ఉపసంహారించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ శరత్‌కుమార్, ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి ఎస్ నాగార్జున, పిడిఎస్‌

కూటమి ప్రభుత్వం తోనే రాష్ట్ర అభివృద్ధి

: ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్
హోళగుంద మార్చి04, ప్రభాతవార్త;

కడ్లేమాగి గ్రామ బి టి రోడ్డు నిర్మాణానికి భూమి పూ కూటమి ప్రభుత్వ రాష్ట్ర అభివృద్ధి సాధ్యంమవుతుందని ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ అన్నారు ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది... కూటమి పాలనలోనే ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. మంగళవారం హోళగుంద మండల మజరా గ్రామమైన కడ్లేమాగి గ్రామ బి టి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వీరభద్ర గౌడ్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్ హాజరయ్యారు. గ్రామానికి 3.89 కిలోమీటర్ల రోడ్డుకు 3.60 కోట్ల నిధులతో కడ్లేమాగి గ్రామ బి టి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తామని, ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధిని జోడెద్దుల బండిగా పాలన సాగిస్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి మండల పరిధిలోని హోన్నూర్ క్యాంప్ రోడ్డు,ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ ఏడాది నుంచే మే నెలలో తల్లికి వందనం పథకం ద్వారా బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి 15000 రూపాయలు అందజేస్తామని అసెంబ్లీలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలుపరిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రైతులకు సాగునీటి సరఫరాలో

ఎలాంటి ఆటంకాలు ఏర్పడిన డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివ ప్రసాద్ దృష్టికి తీసుకురావాలని, కచ్చితంగా రైతులకు సాగునీటి సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఢణాపురం హోళగుంద రోడ్డు నిర్మాణం చేపట్టండి అని తెదేపా కార్యకర్తలు,ప్రజలు ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్ ను కోరగా గత కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయక అర్ధాంతరంగా ఆపేశారని, త్వరలోనే ఢణాపురం హోళగుంద రోడ్డు నిర్మాణానికి రీ టెండర్ నిర్వహించి మే నెల నుండి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.హోళగుంద చిన్నహ్యాట 5 కి. మీ.రోడ్డు గుంతలు లేకుండా పునర్నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఆలూరు నియోజకవర్గం లో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ఆలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలో సీనియర్ నాయకులు రాజా పంపన్న గౌడ్, మిక్కిలినేని శ్రీనివాసులు, వేణుగోపాల్, విజయ్,అబ్దుల్ సుభాన్, మోయేన్, బాబు సాబ్, రైస్ మిల్ మురళీధర్, ఊలూరు కాడప్ప, తోక వెంకటేష్, బాగోడి రాము, గజ్జెల్లి గిరిమల్ల,మహేష్, జమాపుర బసవ, పుట్టప్ప,నజీర్ సాబ్, డి ఎస్ బాషా, వన్నూరప్ప, వెంకటరాముడు, బిజెపి నాయకులు చిదానంద, ఏఈఎన్ ప్రసాద్, మహేష్,కళింగ, జనసేన కన్వీనర్ అశోక్, కో కన్వీనర్ వరాల వీరేష్,వెంకటేష్, ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్,శేషప్ప హెబ్బటం వన్నూరప్ప వెంకటరాముడు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు, భారీఎత్తున పాల్గొన్నారు.

వర్దన్ బ్యాంకు అవినీతిని నిరూపిస్తే జైలుకు వెళ్లేందుకు సిద్ధం..?

: వైసిపి మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి
: నీళ్లతోట్ల వీధిలో సుడిగాలి పర్యటన
: బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంలో వైసిపి నేతలు విఫలం

ఆత్మకూరు,మార్చి04,ప్రభాతవార్త:
గత వైసిపి ప్రభుత్వంలో వర్దన్ బ్యాంకు అవినీతిని నిరూపిస్తే కూటమి ప్రభుత్వంలో జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని నీళ్లితోట్ల వీధిలో ఆనారోగ్యాలతో మృతి చెందిన కుటుంబాలను పరామార్శించారు. ముందుగా ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న పలువురు బాధితులను పరామార్శించారు. అనంతరం బాధిత కుటుంబాల ఇళ్ళ దగ్గరకు వెళ్లి వైసిపి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ రా ష్ట్రంలో ఎన్డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైసిపి నేతలపై రెడ్‌బుక్ పరిపాలనతో తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వంలో వర్దన్‌బ్యాంకులో జరిగిన అవినీతిని

ప్రశ్నించే దమ్ము ఎన్డిఏ ప్రభుత్వానికి ఉందా అంటూ మీడియా సాక్షిగా విమర్శలు చేశారు. నిజంగా అవినీతి చేస్తూ నేను జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని ఎన్డిఏ కూటమి ప్రభుత్వానికి సవాల్ విసిరారు. మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించే విదంగా చొరవ తీసుకోవాలని వివరించారు. ఈ సమావేశంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు ఎన్ఎస్.సయ్యద్‌మీర్, మండల అధ్యక్షుడు రాజామోహన్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు రంగస్వామి, రహిమాన్, సుగుణమ్మ, పార్వతి, బోయ పార్వతమ్మ, లక్ష్మమ్మ, ప్రకాష్‌రావు, సుల్తాన్, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ బాలస్వామి యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతాం...

– ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు

ఆదోనిటౌన్, మార్చి04, ప్రభాతవార్త;
కర్ణాటక మద్యం సరఫరాపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి ఉక్కుపాదం మోపుతామని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు అన్నారు. ఈ మేరకు ఆదోని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం భారీ ఎత్తున కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం ఆలూరు నుంచి బొలెరో వాహనంలో 80 బాక్సుల కర్ణాటక టెట్రా ప్యాకెట్ల లోడుతో ఆదోనికి వస్తున్న బొలెరో వాహనాన్ని ఆలూరు రోడ్డులోని మహాయోగి లక్ష్మమ్మ ఆర్చ్ వద్ద ఆపి సోదాలు చేశామన్నారు. ఇందులో 80 బాక్సుల కర్ణాటకకు చెందిన మద్యం టెట్రా ప్యాకెట్లు ఉన్నాయని గుర్తించామన్నారు. వాటి విలువ సుమారు రూ.3.50 లక్షలు దాకా ఉంటుందన్నారు. రాబడిన సమాచారం మేరకు ఆదోని, కర్నూలు ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి పట్టుకోవడం జరిగిందన్నారు. కర్ణాటక మద్యం తరలిస్తున్న బాషా, అజయ్‌కుమార్‌లను అదుపులోకి తీసుకోగా, మరొకరు నాగిరెడ్డి పరారీలో ఉన్నాడని కమిషనర్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. 80 బాక్సుల కర్ణాటక మద్యాన్ని సీజ్ చేసినట్లు చెప్పారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

వర్క్‌ఫ్రమ్ హోమ్ సర్వేకు సహకరించాలి

–నగర పాలక కమిషనర్ ఎస్ రవీ ంద్రబాబు
కర్నూలు మున్సిపల్, మార్చి 4, ప్రభాతవార్తః
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదేశాల అనుసరించి పేదరికాన్ని నిరూ మూలించడానికి ప్రతి సచివాలయం పరిధిలో వర్క్‌ఫ్రమ్ హోం సర్వే ప్రారంభమయిందని దీనికి నరగ ప్రజలు సహకరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ యస్ రవీంద్రబాబు కోరారు. కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలో 2,73,576 మంది వర్ క్‌ఫ్రమ్ హోం చేయుచున్నారని తెలియవచ్చినది కావున వర్క్‌ఫ్రమ్ హోం సర్వేకు వచ్చే సచివాలయ ఉద్యోగులకు సహకరించాల్సిందిగా కోరారు. ఈసర్వేకు 18-50 సంవత్సరాల వయోపరిమితి ఉండి నిరుద్యోగులుగా ఉన్నవారు అర్హులు. మరియు ఐటి సెక్టార్ నందు అన్ని సౌకర్యాలు ఉన్నవా, లేదా తెలుసుకొని వారికి అన్ని ఐటి సెక్టార్ సౌకర్యాలు కల్పించబడునని తెలిపారు. ప్రతిఒక్కరు ఈవర్క్‌ఫ్రమ్ హోమ్‌కు సకరించాలని మార్చి 10 వరకు ఈసర్వే జరుగుతుందన్నారు.

మంచినీటి బోరుకు నిప్పు

శ్రీశైలంప్రాజెక్టు,మార్చి04,ప్రభాతవార్త

మహాత్మజోతిరావ్‌పూలే ఏపి బిసి వేల్ఫర్ గురుకుల సుండిపెంట పాఠశాలకు చెందిన మంచినీటి బోరుకు గుర్తు తెలియని అగంతకులు నిప్పుపెట్టారని ప్రిన్సిపాల్ బి.జవహర్ మంగళవారం నాడు తెలిపారు.పాత సుండిపెంట రోడ్డు మార్గం నుండి పాఠశాలకు మంచీనీరు సరఫరా అయ్యే బోరుకు నిప్పు పెట్లడంతో దానికి సంబందించిన 7.5 టెక్సమో మోటారు,7హెచ్పి 400 మీటర్లు మోటర్ కెబుల్స్‌అగ్నికి అహుతి అయ్యాయని చెప్పారు.పాఠశాలకు మంచినీరు సరఫరా కాకపోవడంతో బోరు వద్దకు వెళ్లి పరిశీలించడంతో విషయం వెలుగులోకి వచ్చిందని అన్నారు.ఈ అగ్నిప్రమాదం వల్ల సుమారు రెండు లక్షల వరకు నష్టం వాటిల్లిందని తెలిపారు.ఈ ప్రమాదం అకాతాయిల వల్ల జరిగిందా...?లేక ఎవరైన కావాల్సిచేసారా...? అనేది తెలియడం లేదని అన్నారు.జరిగిన ప్రమాదంపై ఉన్నాతాధికారులకు సమాచారం తెలపడం జరుగుతుందని చెప్పారు.

భ్రూణ హత్యలను సంపూర్ణంగా నివారిద్దాం..

: లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ కేంద్రాలను ఉపేక్షించొద్దు
: నిబంధనలు ఉల్లంగించిన వారిపై 50 వేల జరిమనా.. 3 సంవత్సరాల జైలు శిక్ష.
: పీసీ పీఎన్డీటీ చట్టంపై సమీక్ష సమావేశం నిర్వహించిన సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ

ఆదోని మార్చి 4 ప్రభాతవార్త; సమాజంలో లింగ అసమానతలకు కారణమవుతున్న భ్రూణ హత్యలను సంపూర్ణంగా నివారించేందుకు కృషిచేయాలని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ పిలుపునిచ్చారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ పీసీ పీఎన్డీటీ చట్టాన్ని ఉల్లంఘిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని సబ్ కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో భృణ హత్యలు నివారించడం పీసీ పీఎన్డీటీ చట్టంపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం డివిజన్ లోని స్కానింగ్ నిర్వాహకులు, ప్రైవేట్, ప్రభుత్వ వైద్య అధికారులకు, మరియు సంబంధిత అధికారులతో , సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ. తల్లిందండ్రుల ఆలోచనా విధానంలో మార్పులు తీసుకురావడం ద్వారానే భ్రూణ హత్యలను నివారించగలమన్నారు. రానున్న రోజుల్లో గర్భస్థ శిశువులపై లింగ వివక్షకు వ్యతిరేకంగా, పీసీ పీఎన్డీటీ చట్టంపై అవగాహన కలిగించాలని నిర్ణయించారు. లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. నిబంధనలు ఉల్లంగించిన వారిపై 50 వేలు జరిమాన నుండి 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుందన్నారు. పీసీ పీఎన్డీటీ చట్టం ప్రకారం స్కానింగ్ కేంద్రాలపై ఖచ్చితమైన సమాచారం అందించిన వారికి 25 వేల నుండి లక్ష రూపాయల వరకూ బహుమతి అందించే అవకాశం ఉందన్నారు.ఆదోని డివిజన్ పరిధిలో 48 స్కానింగ్ కేంద్రాలు ఉండగా.డివిజన్లో ఉన్న స్కానింగ్ కేంద్రాన్ని ప్రతి 3 నెలలకు ఒకసారి తనిఖీ చేసి నూతన రిజిస్ట్రేషన్లు, రెన్యూవల్, సిబ్బంది, చిరునామా, పరికారాల్లో మార్పులు వంటి అంశాలపై తనిఖీ చేసి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్నా స్కానింగ్ సెంటర్లను అనుమతులు రద్దు చేయాలన్నారు. డి.ఎస్.పి హేమలత మాట్లాడుతూ. భ్రూణ హత్య అనేది సమాజానికి కలిగే తీవ్ర అనర్థం మాత్రమే కాకుండా, చట్టపరంగా కూడా నేరం. గర్భంలో ఉండగానే లింగ నిర్ధారణ చేసి, ఆడ శిశువులను నిర్దాక్షిణ్యంగా హత్య చేయడం మన సమాజం ఎదుట ఉన్న సవాలుగా మారింది. భారతదేశంలో "పురుషస్త్రీ నిష్పత్తి" అసమతుల్యతకు ప్రధాన కారణంగా భ్రూణ హత్యలు ఉన్నాయి. ఇది భవిష్యత్ తరాలకు తీవ్ర ప్రభావం చూపిస్తుంది. "భ్రూణ హత్య నిషేధ చట్టం 1994 (పిసిపి ఎన్డిటి యాక్ట్)" ప్రకారం, గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణ చేయడం మరియు భ్రూణ హత్య చేయడం చట్టబద్ధంగా నిషేధించబడింది. ఆడ పిల్లల తల్లిదండ్రులుకు చదువు యొక్క విలువలను తెలియజేసి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకుని వారిని ఉన్నత శిఖరాలకు వెళ్ళే విధంగా వారికి అవగణ కల్పించాలని సంబంధిత అధికారులకు డి.ఎస్.పి సూచించారు. డిప్యూటీ డిఎంహెచ్వో సత్యవతి మాట్లాడుతూ. ..లింగ నిర్ధారణ చేయకుండా ఉండటం – వైద్యులు ఎవరూ గర్భంలోని శిశువు లింగాన్ని నిర్ధారించరాదన్నారు.నైతిక వైద్య సేవలు అందించడం పేదరికం, కుటుంబ ఒత్తిళ్ల వలన భ్రూణ హత్యకు ఒత్తిడి ఎదుర్కొనే తల్లులకు మానసిక, వైద్య పరమైన సలహా అందించాలన్నారు. పీసీపీ ఎన్డిటి చట్టాన్ని ఉల్లంఘించే ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.. సామాజిక అవగాహన పెంచడం – భ్రూణ హత్యల హానికారక ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. బాలికల హక్కులను ప్రోత్సహిస్తూ, "బేటీ బచావో – బేటీ పడావో" వంటి ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.ఈ సమావేశంలో డి.ఎస్.పి హేమలత, డిప్యూటీ డి.యం.హెచ్.వో డాక్టర్ సత్యవతి, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, డెమో అధికారి శ్రీనివాసులు, డిప్యూటీ డెమో అధికారి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా మానిటరింగ్ కన్సల్టెంట్ అధికారి సుమలత, సిడిపిఓస్ సఫర్ నిషా బేగం, ఉమ మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుండి 20 కుటుంబాలు టిడిపి లో చేరిక..

ఆదోని మార్చి4 ప్రభాతవార్త :
ఆదోని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు సమక్షంలో టిడిపిలో చేరిన వైసీపీ నాయకులు. ఆదోని నియోజకవర్గం కుప్పగల్ గ్రామం నుండి మంగళవారం ఉమాపతి నాయుడు సమక్షంలో కుప్పకల్ గ్రామం నుండి వైసీపీ నేతలు,20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక, చేరిన వారు కరగేని తిమ్మప్ప, ఓబులేష్, వెంకటేష్, కరగేని మల్లి, కరగేని ముని స్వామి, తిమ్మప్ప, తిరుమల, పాల్గొన్న తెలుగుదేశం పార్టీ కుప్పగల్ గ్రామ నాయకులు షణ్ముఖ, పి వెంకటేష్,కే అయ్యప్ప రెడ్డి, కే తిమ్మారెడ్డి, రామకృష్ణ, శేఖర్, ఎం రామకృష్ణ పాల్గొనడం జరిగింది, అలానే పాల్గొన్న టిడిపి నాయకులు రంగన్న, కృష్ణారెడ్డి, అయ్యన్న, గనేకల్ విరుపాక్షి, తాయప్ప, రంగస్వామి పాల్గొనడం జరిగింది.

ఆసుపత్రి సిబ్బంది సమయపాలనలో ఉండాలి లేనియేడల కఠిన చర్యలు

కర్నూలు హాస్పిటల్, మార్చి 4, ప్రభాతవార్తః ఆసుపత్రి సిబ్బంది ప్రతిఒక్కరు సమయాపాలల్లో ఉండాలని వారికి నిర్ణయించిన సమయంలో వారు అందుబాటులో ఉండాలని లేనియేడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం సర్వజన వైద్యశాల ధనవంత్రి హాల్‌లో మినిస్ట్రియల్ స్టాఫ్‌తో సమీక్షసమావేశం నిర వ్హించారు. ఆసుపత్రి సిబ్బంది ప్రతిఒక్కరు ఎఫ్ఆర్ఎస్ మరియు అటెండెన్స్ తప్పకుండా వెయ్యాలన్నారు. ఆసుపత్రికి సంబంధించి ప్రతి ఫైలు మరియు వర్క్ కాన్సిడెన్షియల్‌గా మెయింటెన్ చేయాలన్నారు. కోర్టు కేసులు మరియు బడ్జెట్ ఫైల్స్ అత్యవసర మందులకు సంబంధించిన ఫైళ్ళను త్వరగా పూర్తి అయ్యేవిధంగా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమానికి డిప్యూటి సూపరింటెండెంట్ డా.శ్రీరాములు, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రమణ్యం, ఆసుపత్రి ఏడి మల్లేశ్వరమ్మ, ఏవో శ్రీనివాసులు, ఆఫీస్ అకౌంటెంట్స్ శ్రీనివాసులు, లతీఫ్ బేగ్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ మాసంలో ఉర్దూ పాఠశాలల పనివేళలు మార్పు

– ఈనెల 30వరకు అనుమతి ఇచ్చిన ప్రభుత్వం
– ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి ఫరూక్

నంద్యాల, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిధి

రంజాన్‌మాసంలో రాష్ట్రంలోనిఉర్దూ పాఠశాలల పనివేళలను మార్పు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్రన్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ తెలిపారు. ఈమేరకు ఆయన మంగళవారం ఒక పత్రికాప్రకటన విడుదల చేశారు. రంజాన్‌పవిత్ర మాసంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరు సాయంత్రం పనివేళల ముగింపు కంటె గంట ముందుగా బయటకు వెళ్లేందుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తూ గతనెలలో ఉత్తర్వులు జారీచేసిన అంశాన్ని గుర్తు చేశారు. ఈనెల 3నుంచి 30వరకు ఉర్దూ విద్యాబోదన పాఠశాలశాల పనివేళలు మార్పు చేస్తూ తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయసంఘాలు, తదితర సంస్థల నుంచి వచ్చిన విజ్ఞప్తులమేరకు మార్పు చేశామన్నారు. రాష్ట్రంలోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలు , ఉర్దూమీడియం సమాంతర విభాగం ఉర్దూ మీడియం డైట్ కళాశాలలకు పనివేళల్లో మార్పు వర్తిస్తుందన్నారు. రంజాన్‌మాసంలో ప్రభుత్వశాఖల్లో పనిచేసే ముస్లిం ఉద్యోగులు మతపరమైన ఆచారాలు నిర్వహించుకోవడానికి ఒక గంట ముందుగా వెళ్లేందుకు అనుమతించే నిర్ణయం, ఉర్దూ పాఠశాలల పనివేళల మార్పునకు ఉత్తరు ్వలు జారీచేసిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు ముస్లిం సమాజం తరపున, తన తన తరపున మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలియజేశారు.

నూతన పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించండి

ఎంఎస్ఎం సర్వేను వేగవంతం చేయండి : జిల్లా కలెక్టరు

నంద్యాల, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిధి

ఉపాధి అవకాశాలు కల్పించే నూతన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించి పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియా కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీతో సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా పరిశ్రమల మేనేజర్ జవహర్‌బాబు, డిఆర్‌డిఏ పిడి శ్రీధర్‌రెడ్డి, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ రవీంద్రకుమార్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీకాంత్, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, పొల్యూషన్‌కంట్రోలు బోర్డు ఇఇ కిషోర్‌రెడ్డి, వివిధశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ సింగిల్ డెస్క్ విధానం క్రింద ఉపాధి అవకాశాలు సృష్టించే పారిశ్రామిక రంగ అభివృద్ధికి ముందుకొచ్చే నూతన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించి నూతన పరి శ్రమల ఏర్పాటుకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత మూడునెలల కాలంలో 13 దరఖాస్తులు రాగా సింగిల్ డెస్క్ విధానంలో 8 పరిశ్రమలకు అనుమతులు మంజూరుచేశామన్నారు. పరిశీలనలో ఉన్న ఐదు పరిప్రమల అనుమతులకు సంబంధించి నిర్ణీత గడువులోగా చర్యలు తీసుకోవాలని పర్యావరణ, ఫ్యాక్టరీస్, అగ్నిమాపకశాఖ అధికారులను ఆదేశించారు. ఉత్పాదన, సేవారంగాల్లోని 18యూనిట్లకు 0.72కోట్ల విలువైన రాయితీ ప్రయోజనాల జారీకి కమిటీ ఆమోదం తెలిపింది. పెండింగ్‌లో ఉన్న 22వేల యూనిట్ల ఎమ్ఎస్ఎమ్ఇ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టరు ఆదేశించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రభుత్వానికి సిఫారసు చేయాల్సిందిగా సంబంధిత అధికారులను కలెక్టరు ఆదేశించారు.

నాటుసారాకు సిద్ధంగా ఉంచిన 700ల లీటర్ల బెల్లం ఊట ధ్వంశం

ఆత్మకూరు,మార్చి04, ప్రభాతవార్త:

నల్లమల అటవీ ప్రాంతంలోని సిద్దపల్లి గ్రామ సమీపంలో భవనాశి వాగులో నాటు సారాకు సిద్ధంగా ఉంచిన 700ల లీటర్ల బెల్లం ఊటను ధ్వంశం చేయడం జరిగిందని ఆత్మకూరు ఎక్సైజ్ ఎస్ఐ జగదీష్ తెలిపారు. మంగళవారం నాగలూటి చెంచు గూడెంలో నవోదయం పై గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరిడెంట్ ఎస్.రవికుమార్, ఎక్సైజ్ సిఐ కిషోర్‌కుమార్ ఆదేశాలతో నాటుసారా తయారి కేంద్రాలపై రాబడిన సమాచారం మేరకు ప్రోహిబిషన్, ఎక్సైజ్‌వారి ఆధ్వర్యంలో కలసి కట్టుగా దాడులు నిర్వహించామని తెలిపారు. నాటుసారా నిర్మూలనపై గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరు ఎక్సైజ్‌శాఖ అధికారులకు సహకరించాలని తెలిపారు. ఈ దాడులో ఎక్సైజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మెచ్చె విదంగా.. మున్సిపాలిటి సేవలు..!

: 5వ వార్డులో ప్రజలకు నిత్యం అందుబాటులో డ్రైనేజి కాల్వలు, మంచినీటి పైప్పులైన్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి
: నీళ్లితోట్ల వీదిలో ప్రజలకు ట్యాంకరులతో మంచినీటి సరఫరా
: పట్టణ ప్రజలకు కలుషితం లేని నీటిని సరఫరా చేయడమే లక్ష్యం
: ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో ప్రజలకు సేవ కార్యక్రమాలు

ఆత్మకూరు,మార్చి04,ప్రభాతవార్త:
పట్టణ ప్రజలకు కలుషితం లేని నీటిని సరఫరా చేయడమే లక్ష్యంగా ఎంచుకోని ప్రజలు మెచ్చె విదంగా ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ ఎల్.రమేష్‌బాబు ఫిబ్రవరి 27వతేది నుంచి నేటి వరకు ప్రజల ఆరోగ్యాలపై ప్రత్యేక దృష్టి సారించి నంద్యాల జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో 5వ వార్డులోని నీళితోట్ల వీధిలో ప్రజలు మెచ్చె విదంగా మున్సిపల్ కమీషనర్ సేవలను విస్తృతంగా కొనసాగిస్తున్నారు. ప్రతి రోజు బ్లీచింగ్ పౌడర్, డ్రైనేజి కాల్వలు పరిశుభ్రత, రోడ్డు క్లినింగ్ సంవత్సరాల తరబడి కాల్వలో పూడిక తీత పనులు ఎన్నో సంవత్సరాల నుంచి పాత పైప్పులైన్ల ద్వారా నీటిని సరఫరా నిలిపి వేసి కొత్తపైప్పులైన్లు ద్వారా నీటిని కాలనీ ప్రజలకు అందించే విదంగా వార్డు ప్రజలకు సేవలు అందిస్తున్నారు. వార్డులో 7రోజుల నుంచి ప్రజా సేవలపైన ఉంటూ ప్రజలకు

కావాల్సిన మౌళిక సదుపాయాలు కొనసాగిస్తూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో ప్రజల ప్రాణాలను కాపాడే విదంగా మంచినీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తూ చిన్న జ్వరం వచ్చిన వైద్య శిభిరం ఉచితంగా ఏర్పాటు చేసి ప్రజలకు అందిస్తున్న మౌళిక సదుపాయాలపై పాఠకులకు ప్రత్యేక కథనం.. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మ